


## పరుశురామ వతారంలో పరవశింపజేసిన రామయ్య

-నేడు నిజరూపాలంకారంలో స్వామి వారి దర్శనం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 06, జనవరి 2025 16 పేజీలు

# జంట పట్టణాలతో..కార్పొరేషన్



## ఇక కార్పోరేషన్‌గా కొత్తగూడెం

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన క్యాబినేట్
- కొత్తగూడెం అభివృద్ధిలో కీలక అడుగు
- సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని
- గరీబ్‌పేట కేంద్రంలో త్వరలో విమానాశ్రయం

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంతో పాటు పారిశ్రామిక ప్రాంతంగా దినదినాభివృద్ధి చెందుతున్న కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు ఇక కార్పోరేషన్ ఏర్పాటుతో మరింత అభివృద్ధి చెందుతున్నాయి. కొత్తగూడెం అభివృద్ధిలో ఇది కీలక అడుగు.. కొత్తగూడెం కార్పోరేషన్‌కు క్యాబినేట్ ఒకే చెప్పేసింది. శనివారం జరిగిన క్యాబినెట్ మీటింగ్లో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండలంలోని ప్లేన్ ఏరియాలుగా ఉన్న సుజాత నగర్, నర్సింహసాగర్, కోమటపల్లి, నిమ్మలగూడెం, లక్ష్మీదేవిపల్లి, మంగపేట, నాయకులగూడెం పంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మంత్రులు నెరవేర్చారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పట్టువదలని విక్రమార్కుడిలా ఎమ్మెల్యే కూనంనేని పట్టుబట్టి సాధించారు.

కొత్తగూడెం, పాల్వంచ పురపాలికలతో కార్పొరేషన్ ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. దశాబ్దాల క్రితం నుంచి పారిశ్రామిక ప్రాంతాలుగా వెలుగొందుతున్న పాల్వంచ, కొత్తగూడెం పురపాలికలను కలిపి కార్పొరేషన్ గా మార్చాలనే స్థానికుల ఆకాంక్షను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఆ దిశగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇటీవల కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్పొరేషన్ ఏర్పాటుకొత్తగూడెం పట్టణంఅంశాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్ర మార్క దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ పెద్దలు కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలందటంతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడంతో ఎట్టకేలకు ఒకే అని చెప్పేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టి సారించడంతో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రులను కలిసి వారిని సన్మానించారు.

2వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో.. భారీ ఎన్‌కౌంటర్

## నలుగురు మావోయిస్టులు మృతి



**భద్రాచలం, ప్రభాతవార్త**

ఛత్తీస్‌గఢ్ దక్షిణ అబూజ్ మాఢ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఇద్దరు మహిళలతో సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. దంతెవాడ, నారాయణపూర్, బస్తర్, కొండగావ్ జిల్లాలకు చెందిన ఆర్జీ, ఎస్టీఎఫ్ బృందాలు ఈ ఎన్కౌంటర్లో పాల్గొన్నాయి.

2వ పేజీలో...

# 'నలంద' విద్యార్థి ఆత్మహత్య

- యాజమాన్యం ఒత్తిడే కారణం
- కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు
- నా కొడుకు ఆత్మహత్యకు యాజమాన్యమే కారణం...
- నలంద కళాశాల వద్ద భారీగా మోహరించిన పోలీసులు
- మరొకరికి ఇలా జరగకూడదని తండ్రి లక్ష్మణ్ ఆవేదన



**లక్ష్మీదేవిపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:** "నాన్న... నేను కష్టపడి చదివి మంచి ర్యాకు సాధిస్తాను... మిమ్మల్ని బాగా చూసుకుంటాను... మన కష్టాలన్నీ తీరుతాయని ధైర్యం చెప్తూ చదువులో టాపర్‌గా ఉన్న విద్యార్థి ఎందుకో ఏమైందో కానీ... ఉరికి వేళాడుతూ విగత జీవిగా కనిపించడంతో ఆ ప్రాంతమంతా నిస్తేజమైంది... రాత్రి వరకు తమతో మాట్లాడి.. ఉదయం కాలేజీలో టెస్టు ఉంది..

2వ పేజీలో...

## ట్రైబల్ మ్యూజియం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

ఐటీడిఏ పీవో బీ.రాహుల్




2వ పేజీలో...

# జంట పట్టణాలతో కార్పోరేషన్...

**– తీరనున్న పాల్వంచ కష్టాలు...**

దాదాపు 25 ఏండ్లుగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగడం లేదు. పలు రకాల కేసులతో మున్సిపాలిటీలో ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించడం లేదు. కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ మున్సిపల్ ప్రజలు ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఎన్నికలు జరగకపోవడం, పాలక వర్గం లేకపోవడంతో మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని, అధికారులకు చెప్పినా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా కార్పోరేషన్ ఏర్పాటు కానుండటంతో ఎట్టకేలకు తమ సమస్య తీరుతోందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీలు కార్పొరేష న్గా ఏర్పడితే వివిధ పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు పొందవచ్చు. పాల్వంచ మున్సి పాలిటీకి ప్రత్యక్ష ఎన్నికలు లేకపోవటంతో ప్రత్యేకాధికారి పాలనలో సమస్యలు పేరుకుపోతున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుతో ఈ సమస్యలకు పరిష్కారం దొరకనుంది. విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులు వస్తే ఉపాధి అవకాశాలు మెరుగపడనున్నాయి.

**– ఇక కార్పోరేషన్‌గా కొత్తగూడెం..**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని పలు గ్రామాలను కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు మొదటగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు ఆఫీసర్లు ప్లాన్ చేశారు. కాగా లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలంలోని గ్రామాలు ఏజెన్సీలో ఉండడంతో ఏజెన్సీ చట్టాలు అడ్డం అయ్యే అవకాశం ఉందని గుర్తించారు. ఎవరైనా కోర్టుకు వెళ్తే కార్పొరేషన్ ఏర్పాటులో జాప్యం జరుగుతుందని ఉన్నతాధికారులు ఎమ్మెల్యేతో పాటు ఆఫీసర్లకు సూచించారు.దీంతో ప్లాన్ మార్చేశారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్‌లోని ఏడు పంచాయతీలతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ఆఫీసర్లతో పాటు ఎమ్మెల్యే ఇటీవల ప్రతిపాదనలు పంపారు. దీంతో కార్పొరేషన్ ఏర్పాటుకు మార్గం ఏర్పడింది.కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తుమ్మల నాగేశ్వరావుతో పాటు ఎమ్మెల్యే కూనంనేని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా సాంబశివరావును భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారు.అనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ కార్పొరేషన్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కూనంనేని హామీ ఇప్పించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి ప్రజల పట్టం కట్టారు. అప్పటి నుంచి కార్పొరేషన్‌ఏర్పాటుపై సీఎం, డిప్యూటీ సీఎం, జిల్లా ఇన్చార్జి మంత్రితో పాటు మంత్రులు తుమ్మల, పొంగులేటి ఫోకస్ పెట్టారు. ఎట్టకేలకు కార్పొరేషన్ సాధించారు. దీంతో సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్లు దాన కిషోర్, గౌతమ్, శ్రీదేవి, కలెక్టర్ జితేశ్వి పాటిల్, ఆర్డీవో మధుకు ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచతో పాటు సుజాతనగర్ అభివృద్ధిలో పరుగు పెడుతుందన్నారు.

| ప్రాంతం | చ.కి.మీ. | 2011లో జనాభా.. | 2021లో జనాభా |
|---|---|---|---|
| కొత్తగూడెం | 15.87 | 79,850 | 97,337 |
| పాల్వంచ | 40.87 | 80,144 | 89,721 |
| కోమటిపల్లి | 3.23 | 698 | 747 |
| లక్ష్మీదేవిపల్లి | 4.84 | 638 | 683 |
| నిమ్మలగూడెం | 1.76 | 603 | 645 |
| మంగపేట | 1.72 | 505 | 540 |
| నాయకులగూడెం | 3.03 | 1562 | 1671 |
| సుజాతనగర్ | 8.61 | 5321 | 5693 |
| నర్సింహసాగర్ | --- | 1400(సుమారు) | 1500 (సుమారు) |

# ‘నలంద’ విద్యార్థి ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

చుంచుపల్లి మండలం హౌసింగ్‌బోర్డులో నివాసం ఉంటున్న వెంకట లక్ష్మణ్‌రావుకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారిలో రాంపవర్‌తో పాటు తన కుమార్తెను కూడా లక్ష్మీదేవిపల్లిలోని నలంద జూనియర్ కాలేజీలో చదివిస్తున్నారు. కొడుకు రాంపవార్ (17) త్రివేణి స్కూల్‌లో పదో తరగతిలో 10కి 10 జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచాడు. దీంతో కాలేజీలో స్టార్ బ్యాచ్‌లో ఉంచారు. తమకు కాలేజీ దూరం అవుతోందని తండ్రి వెంకట లక్ష్మణ్‌రావు భావించి తన తల్లిదండ్రులు ఉంటున్న విద్యానగర్‌కాలనీలో ఉంచారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కాలేజీ నిర్వహిస్తు న్నారు. తన కుమారుడు ఆరోగ్యం బాగుండటం లేదని, ఉదయం 8 గంటల నుంచి 6 గంటల వరకు తనకు అనుమతులు ఇవ్వాలని కోరగా... అదేమీ కుదరదని ససేమీరా అని చెప్పేశారు. అయినా బ్రతిమాలాని కానీ వారు ఊరుకోలేదు. అయినా నీ కొడుకు మంచిగా చదవడం లేదు... టాపర్ అని చెప్పుకోవడం కాదు మంచిగా చదవాలని కాలేజీ యాజమాన్యం పదేపదే చెప్తుండటం తమను ఎంతో బాధ కలిగించిందని తండ్రి వెంకట లక్ష్మణ్‌రావు చెప్పారు. అయితే తన కొడుకును ప్రతీ సారి లెక్చరర్లతో పాటు యాజమాన్యం మానసికంగా వేదించే వారని, తనను అందరి ముందు చులకనగా చూస్తున్నారని తన కొడుకు చెప్తుండే వాడని తల్లిదండ్రులు ఆరోపించారు. ఇది ముమ్మాటికి యాజమాన్యం చేసిన హత్యే అని ఆరోపించారు.

**– మరొకరికి ఇలా జరగకూడదని తండ్రి లక్ష్మణ్ ఆవేదన**



నా కొడుకు ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని తండ్రి లక్ష్మణ్ ఆరోపించారు. నా కొడుకు పడిన బాధ ఎవరూ పడొద్దు.. యాజమాన్యం ర్యాంకులు సాధించడంపై పెట్టే శ్రద్ద ఆ ప్రభావం విద్యార్థులపై ఏ విధంగా పడుతుందో కూడా అర్థం చేసుకోవాలని ఆరోపించారు. తన మృతదేహంపై పడి కన్నీటి పర్యంతమయ్యారు. బిడ్డా... లేరా... బాబూ... నా కన్నా... ఏమైందిరా నీకు... అంటూ రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించడంతో అక్కడ కుటుంబ సభ్యులు, బంధువులు అందరూ రోధిస్తున్న తీరుతో అక్కడున్న వారంతా కంటతడి పెట్టుకున్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అయితే కుటుంబ సభ్యులు కాలేజీ వద్ద ఆందోళన చేస్తారేమో అని పోలీసులు ముందుగా కళాశాల చుట్టూ మోహరించారు. ఈ విషయంపై తండ్రి చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి మృతిపై అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పొనుగోటి రంగా

***మునగాల జనవరి 5 ప్రభాతవార్త***

బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన పొనుగోటి రంగాను ఎంపిక చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి అందించాల్సిన సంక్షేమ ఫలాల కోసం బీసీ సంక్షేమ సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీసీల అధికారమే లక్ష్యంగా మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహింస్తా మన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పొనుగోటి రంగాను అభినందించారు. అధ్యక్షుడు పొనుగోటి రంగా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో బీసీల అందరిని ఐక్యం చేసుకొని బీసీల సంక్షేమానికి ఉద్యమిస్తానన్నారు. నాపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా బీసీల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతనన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, బిసి యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, బీసీ నాయకులు రాజేష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి ఏకే 47, ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ తో పాటు ఆటోమేటిక్ మారణాయుధాలు లభ్యమయ్యాయి. కాగా ఈ ఎదురు కాల్పులలో దంతెవాడ డీఆర్జీ హెడ్ కానిస్టేబుల్ సన్ను కరం మృతి చెందాడు. మృతి చెందిన మావోయిస్టుల వివరాలను సేకరించే పనిలో పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నారు. భద్రత బలగాలు ఇంకా అడవులను శోధిస్తున్నాయి.

# ఖమ్మం కపిల్ చిట్స్ లో బ్రోచర్ లాంచింగ్

ఖమ్మం జనవరి 5, ప్రభాత వార్త



ఖమ్మం కపిల్ చిట్స్ బ్రోచర్ ని గ్రాండ్ గాయత్రి లో ఘనంగా ప్రారంభించారు . తొలుత టాప్ ఏజెంట్లు జ్యోతి ప్రజ్వలన అనంతరం 2025 క్యాంపియన్ బ్రోచర్ ను లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి జే .రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కపిల్ చిట్ ఫండ్ సంస్థ మొట్టమొదట 1981 కరీంనగర్ లో స్థాపించబడి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని తెలిపారు. జనవరి నుంచి జూన్ వరకు జరిగే క్యాంపెయిన్ మార్కెటింగ్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని, లాస్ట్ క్యాంపియన్లు బిజినెస్ బాగా చేసిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెంట్ మిత్రులతో బ్రోచర్ లాంచ్ చేసుకోవడం విశేషం. గత క్యాంపియన్ లో నెంబర్ వన్ ఏజెంట్ గా పసుమర్తి శ్రీనివాసరావు, బిజినెస్ చేసి మొదటి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో పిట్టల నాగేశ్వరావు లను గజమాల, శాలువతో ఘనంగా ఎండి జె రాజ్ కుమార్ సత్కరించారు. స్తంభాద్రి బ్రాంచ్ టాప్ ఏజెంట్ గా కోట రంగయ్య ను శాలువా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ వి మధుకర్, రోటరీ నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎన్ సమ్మయ్య, జడ్పీ బ్రాంచ్ మేనేజర్ రాజు, గాంధీచౌక్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ తిరుపతిరావు, స్తంభాద్రి బ్రాంచ్ మేనేజర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర మేనేజర్లు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

***నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త***

మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబిదారులకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వము అందజే సే సంక్షేమ కార్యక్రమాలను వినియోగించు కోవాలని వెంకటరెడ్డి కోరారు. పేద ప్రజల సంక్షేమం దృశ్య ప్రభుత్వము ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకన్న పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

***చిలుకూరు 5 ప్రభాతవార్త***

మండల కేంద్రానికి చెందిన ఇద్దరికీ ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు చిలుకూరు గ్రామానికి చెందిన దొంతగాని రాములమ్మ మరియు వట్టి సైదులు వివిధ ఆరోగ్య కారణాల చేత హాస్పటల్లో చికిత్స పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం కింద చెక్కులు అందినట్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె పాషా తెలిపారు ఈ కార్యక్రమంలో పొందూరి రమేష్ గంగిరెడ్డి నాగిరెడ్డి దొంతగాని నరసింహారావు కొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

***నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త***

మండలంలో ని వల్లపురం గ్రామంలో సిపిఎం పార్టీ సభ్యత్వ నమోదు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 25వ తారీకు నుండి 28వ తారీకు వరకు సంగారెడ్డిలో జరిగే 4వ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కూలీల సమస్యలు, రైతుల సమస్యలు,కార్మికుల సమస్యలు చర్చించినట్లు ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యల మీద పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

## గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామంలో మరికంటి వీరస్వామి గౌడ్ వయస్సు 60 తన వృత్తిరీత్యా గీత కార్మికుడిగా కల్లు గీస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు లాగానే తాను తన వృత్తిరీత్యా పక్క గ్రామానికి కల్లు గీయటానికి వెళ్ళగా ఈత చెట్టు ఎక్కుతుండగా మోకుజారి కింద పడి తీవ్ర గాయాలు కాగా తోట గీత కార్మికులు హుటా హుటిన హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ చేర్చడం చేర్పించారు. అప్పటికే తీవ్ర గాయాలు కాగా మృత్యువుతో పోరాడే తుది శ్వాస విడిచాడు. వృత్తినే నమ్ముకుని ప్రాణాల సైతం ప్రాణంగా పెట్టి కొనసాగుతున్న గీత కార్మికుల ప్రభుత్వం అండగా ఉండాల్సింది పోయి వయసు పరిమితి పెట్టి ప్రమాదవశాత్తు 60 సంవత్సరాలు దాటిన గీత కార్మికుడు మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి పరిహారం చెల్లించకపోవడం చాలా దురదృష్టకరమని కల్లుగీత కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి మరికంటి శ్రీనివాసరావు మరియు బాణాపురం గ్రామ గీత కార్మిక సంఘం సొసైటీ ప్రెసిడెంట్ మరికంటి రామలింగం మరియు గ్రామ గౌడ సంఘ పెద్దలు వత్సవాయి సైదులు, మరికంటి వెంకటేశ్వర్లు ,కారంగి శ్రీను, మరికంటి



బాబు, అన్నారు. ఉత్తినే నమ్ముకుని జీవనం కొనసాగించే వారికి ప్రభుత్వం వయోపరిమితి పెట్టకుండా వృత్తిరీత్యా ప్రమాదవశాత్తు మరణిస్తే అటువంటి వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వం అండగా ఉండాలని మరికంటి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తపాల శాఖలో ఉన్న స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

### ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్రస్వామి

కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:

తపాల శాఖలో ఉన్న స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వి.వీరభద్రస్వామి

పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన తపాల శాఖ స్కీముల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ చరిత్ర కలిగిన భారత తపాల శాఖలో 1,64,972 శాఖలు పని చేస్తున్నాయని అన్నారు.ప్రపంచంలో అతిపెద్ద వ్యవస్థ అయినా తపాల శాఖలో మారుతున్న కాలానికి అనుగుణంగా అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందుతూ సేవలను అందిస్తుందని తెలిపారు.అనంతరం




పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్, రికార్డింగ్ డిపాజిట్, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, సుకన్య సమృద్ధి అకౌంట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్, స్కీమ్ కిసాన్ వికాస్ పత్ర, సీనియర్ సిటిజన్ స్కీమ్, టైం డిపాజిట్ గ్రామీణ తపాల జీవితభీమా, ఫోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వాహన భీమా లాంటి పలు రకాల స్కీములు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంతకు ముందు స్దానిక పోస్ట్ ఆఫీస్‌లో సూపరిండెంట్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పోస్టల్ గోపినాథ్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పోస్ట్ మాస్టర్ పమ్మి వెంకటేశ్వర్లు, ఎస్ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల,జాస్తిపల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:

పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా జరిగింది.కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 31ఏళ్ళ క్రితం 1953-54లో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముచ్చర్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు.ఏయే వృత్తులలో స్థిరపడ్డారు.తమ జివితాల్లో సాధించిన విజయాలను గురించి వేదికపై పంచుకున్నారు.సమ్మేళనానికి హాజరైన గురువులు జానకి రామయ్య,శర్మ, కిష్టాపర్, రామారావు, మధుసూదన్ పాదాలకు నమస్కరించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికాలను అందజేసి సంపక్తి భోజనాలు చేసి పాఠశాలను సందర్శించారు.ఈ



సందర్భంగా తమ వంతు సహకారంగా పాఠశాలకు రూ.15వేలు విలువైన బీరువాను అందజేస్తామన్నారు.ఈ సమ్మేళనంలోపూర్వ విద్యార్థులు నాగబండి మనోహర్‌బాబు, మల్లికార్జున్‌రావు, లింగం శ్రీనివాసరావు, కోల లక్ష్మణరావు, సిరిపురపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మేలు రకాల విత్తనాలతోనే అధిక దిగుబడులు

కామేపల్లి,జనవరి 5 ప్రభాతవార్త:

రైతులు మేలు రకం విత్తనాలను ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయడంతో అధిక దిగుబడిని పొందవచ్చని అంకూర్ సీడ్స్ జోనల్ మేనేజర్

కోటేశ్వరరావు అన్నారు.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లమోతు వెంకటేశ్వర్లు అనే రైతు అంకుర్ సీడ్స్ ఏఆర్‌సీహెచ్ 099రకం విత్తనాలు సాగు చేసిన మిరపతోటలో రైతు క్షేత్ర ప్రదర్శన ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంకుర్ సీడ్స్ ఎటువంటి వాతావరణ పరిస్దితులైన తట్టుకుంటుందని తెగుళ్ళ బెడద తక్కువగా ఉంటుందని, దీంతో రైతులకి పెట్టుబడి తక్కువ కావడంతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు.దీంతో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు.అనంతరం మార్కెట్‌లో అంకుర్ సీడ్స్ రకం మిరప కాయలకు మంచి ధర పలుకుతున్నట్లు తెలిపారు.ఈ రైతు క్షేత్ర ప్రదర్శనలో సుమారుగా 600 మంది రైతులు పాల్గొన్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ రామకృష్ణ, శ్రీ శ్రీనివాస డిస్ట్రీబ్యూటర్ దుద్దుకూరి శివ, వెంకట్, రైతులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షుడిగా శివనాథ ప్రభు

సత్తుపల్లి జనవరి 5 ప్రభాత వార్త



వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ 2025 అధ్యక్షుడిగా సరాబు శివనాథ ప్రభువును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ పోలిశెట్టి శివకుమార్ ఆదివారంపత్రికల కు తెలిపారు. కమిటీలో దిగువ తెలిపిన వారిని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గొళ్ల ప్రసాదు కోశాధికారిగా అడపా రవికుమార్ లను ఎన్నుకున్నట్లు శివకుమార్ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటర్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి జగదీష్ కుమార్ మండల, పట్టణ,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ ఏపూరి పురుషోత్తం రావు గుండు శ్రీనివాసరావు అత్తులూరి పురుషోత్తం రావు పసుమర్తి గోపాల్ రావు వనమా నరేష్ లు అభినందించిన వారిలో ఉన్నారు.

## హస్తకళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యంకు ఘన సన్మానం



తల్లాడ, జనవరి 05, ప్రభాతవార్త

వైరాలో వాసవి కళ్యాణం మండపం నందు వైరా మిత్రమండలిచే తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి హాజరై శాలువాతో నాయుడు సత్యంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్‌కుమార్, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, జనవరి 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని అడవిమల్లేల, సూరయ్య బంజర్ తండా గ్రామాల్లో పలు కుటుంబాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్లి గోపాలరావు తండ్రి కొల్లి కృష్ణయ్య మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులు కొల్లి గోపాలరావను, కొల్లి శ్రీనివాసరావులను సండ్ర పరామర్శించారు. అలాగే అడవిమల్లేల గ్రామానికి చెందిన మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బత్తుల ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూరయ్య బంజర తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందడపు అశోక్‌కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# పరుశురామవతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి వారు పరుశురామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరుశురాముడు (భార్గవరాముడు) అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవైఒక్కమారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభఫలితాలను పొందుతారని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పరుశురామవతారంలో ఉన్న స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై గల సింహాసనంపై కూర్చోబెట్టి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకునేలా



అన్ని ఏర్పాట్లను చేశారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా రాజమండ్రికి చెందిన విభూతి లోవరాజుచే శ్రీరామ జననం - హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను, కోలాటాలు, వేద మంత్రోచ్చరణాలు, మంగళవాయిద్యాల నడుమ, తిరువీధి సేవను నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లారి రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు.



## మృతిచెందిన మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన పిల్లా నాగేశ్వరరావు అనే బైక్ మెకానిక్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని భద్రాచలం టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం పెద్దనల్లబెల్లి గ్రామంలో పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.14,600ల ఆర్థిక సహాయాన్ని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సుందర్‌రెడ్డి, శంకర్‌సింగ్, చంద్రశేఖర్ చేతులమీదుగా అందించారు. మృతుని కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల ప్రదీప్, ఉపాధ్యక్షుడు ఆవుల రాజేష్, కార్యదర్శి కుమార్, ట్రెజరర్ రామచంద్రప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.భాను, మధు, మల్లయ్య, మంగీలాల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో జనాభా తగ్గట్టుగా రిజర్వేషన్ కల్పించండి

**-ఎమ్మెల్యే డా.తెల్లంకు బీసీ ఐక్య వేదిక నాయకుల వినతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావును ఆదివారం బిసి ఐక్య వేదిక నాయకులు బోలిశెట్టి రంగారావు అధ్యక్షతన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42పర్సంట్ ప్రకటించిందని, దానిలో భాగంగా రాబోయే పంచాయతీ ఎన్నికల్లో జనాభా ధమాషా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యోగ ఉపాధి రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకులు తాళ్ల రవికుమార్,కడియం రామాచారి,బందారు నాగేశ్వరరావు, అనుగోజు నరసింహ చారి, మేకల మల్లుబాబు యాదవ్, కోనవాతి శాంతారావు, కొమ్మనపల్లి ఆదినారాయణ, ఏకుల రామ చంద్రయ్య, గండేపల్లి హనుమంతరావు,యర్రంశెట్టి నరసింహారావు, ఇజ్జడ రాంప్రసాద్, దనేకుల శ్రీనివాసరావు, వెంకటరమణ, రమణయ్య, చల్లంగి దత్తాత్రేయ, సీతారాం, గణేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

బూర్గంపహాడ్ ,జనవరి5, ప్రభాతవార్త:

పేకాట స్థావరంపై బూర్గంపహాడ్ పోలీసులు ,టాస్క్ ఫోర్స్ అధికారులతో కలిసి ఆదివారం మెరుపు దాడి నిర్వహించారు. ఈ మేరకు ఎస్సై రాజేష్ తెలిపిన వివరాలు ప్రకారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామ శివారు నందు సీతారామ ప్రాజెక్టు కాలవ సమీపంలో గల అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులతో కలిసి దాడి చేయగా ఆరుగురు వ్యక్తులు ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 18,050 రూపాయలు నగదు మూడు ద్విచక్ర వాహనాలు ఆరు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక గ్రామం మసీద్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ గారి అధ్యక్షతన నిర్వహించిన సారపాక ప్రీమియం లీగ్ (ఎస్పీఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం శాలువతో సన్మానించారు. అనంతరం రెండు టీం సభ్యులను పరిచయాలు చేసుకొని ఇరుజట్ల సమక్షంలో టాస్ వేసి రెండు టీం కెప్టెన్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే పాయం బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఇంత గొప్పగా టోర్నమెంట్‌ను నిర్వహించిన ఇంగువ రమేష్ రహీంలు అభినందనీయులని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని క్రీడాకారులకు అన్ని విధాలుగా నా సహకారం అందిస్తానని తెలియజేశారు. క్రికెట్ పోటీలకు ప్రైజులు స్పాన్సర్ చేసిన పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి , కిషోర్ అభినందించారు. క్రీడాకారులు అందరికీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ ,జనవరి 5,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా సారపాక లో మసీద్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సారపాక ప్రీమియం లీగ్ (శశిలి ) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం రెండు టీం సభ్యులను పరిచయాలు చేసుకొని ఇరుజట్ల సమక్షంలో టాస్ వేసి రెండు టీం కెప్టెన్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు అనంతరం ఆయనే బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణతో పాటు దేహదారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని తెలియజేశారు .క్రికెట్ పోటీలకు ప్రైజులు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి , కిషోర్ స్పాన్సర్ చేశారు. క్రీడాకారులు అందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాంధీ నగర్ గ్రామంలో లాలయ్య మనవరాలు బారసాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిలిపివేత

తొర్రూరు,జనవరి 5, ప్రభాతవార్త



తొర్రూరు పిఏసిఎస్ పరిధిలోని సోమారం, గంట్లగుంట, గుర్తూరు,మాటేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరిధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసినందున ఆదివారం నుండి నిలిపివేసినట్లు జిల్లా సహకార సొసైటీ ఆడిటర్ ఆనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....అయా గ్రామాల వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యంను చివరి గింజవరకు కొనుగోలు చేయడంతోపాటు, మిల్లులకు తరలింపుతో రైతులకు ఒక్క కిలోకూడ కట్ కాకుండా మద్దతు ధరతోపాటు బొనస్‌కై,ట్యాబ్ ఎంట్రీ,ట్రక్ చిట్ల నమోదు చేయడం జరిగిందన్నారు.తొర్రూరు పిఏసిఎస్ పరిధిలోని 28 కొనుగోలు కేంద్రాల్లో 24పూర్తిగా నిలిపివేయగా,కేవలం 4మాత్రమే కొనసాగుతున్నాయన్నారు. కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన డిసిఓ, డిసిఎస్ఓ, డిఎంఓతోపాటు కేంద్రం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అంబరాన్నంటిన సీపీఐ శ్రేణుల సంబురాలు

- కార్పోరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం
- బాణసంచా కాల్చి చిందేసిన నాయకులు, కార్యకర్తలు
- అభివృద్ధి కాముకుడు కూనంనేని
- కార్పోరేషన్ ఏర్పాటుతో అవధులేట్లని అభివృద్ధి సాధిస్తాం




*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ... కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై ద్రుష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటై వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర పాతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మీ,, అజయ్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ

- సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని
- హైదరాబాద్‌లో వరుస భేటీలతో ఎమ్మెల్యే బిజీ బిజీ
- నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం



*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ





సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

- నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం....

గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు, అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

## టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులుగా బోదాస్ కనకరాజు



*చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:*
టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులుగా బోదాస్ కనకరాజు, రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధారిటి కమిటీ సభ్యులుగా బాదర్ల జోషి నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడుతూ... పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కష్టపడి పని చేసిన వారికే పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కష్టపడి పని చేసే వారికి భవిష్యత్‌లో కూడా అవకాశాలు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి తమపై నమ్మకం ఉంచి అడ్వైజరి బోర్డు సభ్యులుగా తమను నామినేట్ చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు ఆళ్ళ మురళి తదితర నాయకులకు టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులు బోదాస్ కనకరాజు, కుమార్ ట్రాన్స్పోర్ట్ కమిటీ సభ్యులు బాదర్ల జోషి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా తమ సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండ వెంకన్న, పూనెం శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, కేకే శ్రీను, మాసూద్, బాలపాసి, విప్లవరెడ్డి, పాల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యోగలో మొదటి ప్రైజ్ సాధించిన పాల్వంచ వాసులు...

*పాల్వంచ టౌన్, జనవరి 5 - ప్రభాతవార్త:*
యోగ పంచారా సమితి తెలంగాణ హైదరాబాద్ వారిచేఖమ్మం జిల్లా తనికెళ్ళ లో నిర్వహిం చిన జిల్లా స్థాయి యోగ కంపిటేషన్ లో 36-45 వయస్సు గ్రూప్ లో మొదటి స్థానం సాధించిన రేవా దేవి, యం .వెంకటేశ్వరావు వయస్సు 60+ మొదటి స్థానం సాధించారు. యం. సోమేశ్వరి (యస్ యస్ వై )2వ బహుమతి అందుకున్నారు. పతంజలి యోగ కేటీపీయస్‌కు చెందిన పాల్వంచ వాసులు గెలుపొందటం స్ఫూర్తి దాయకం, ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం, యోగ తప్పక అవసరం అనీ యోగ గురువులు పట్టాభి రామారావు, వెంకటేశ్వర రావు, హరి తదితరులు పేర్కొన్నారు,



## క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి - జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా



*జూలూరుపాడు, జనవరి 5 - ప్రభాతవార్త:*
జూలూరుపాడులో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా క్రీడ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారుల ను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ఐక్యమత్యానికి దోహదపడతాయని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వాలు యువతకి మండల కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాలని, మండల కేంద్రంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న మేనేజ్మెంట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యల్లంకి మధు, చాంద్ పాషా, నిర్వాహకులు రాయల సిద్దు, కల్లోజు నరేష్, వినోద్, సురేష్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు





*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని పూజలు చేశారు. ఉదయం నుంచి పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు తమను చల్లగా చూడాలని బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## కోడిపందాల స్థావరంపై పోలీస్ దాడులు

*ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*
ములకలపల్లి మండలంలో కోడిపందాల స్థావరంపై జిల్లా టాస్కఫోర్స్ పోలీస్‌లు స్థానిక పోలీస్‌లతో ఆధ్వర్యంలో దాడులు జరిపారు. మండల పరిధిలోని రింగిరెడ్డిపల్లి అటవీ ప్రాంతంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఆకస్మిక దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.15వేల నగదు, 9 ద్విచక్రవాహనాలు, 9 కోడి పుంజులను, 7 మొబైల్స్ స్వాధీనం చేసుకోగా 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాజశేఖర్, టాస్కఫోర్స్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్లు అమ్మడంలేదంటూ కనకదుర్గ వైన్‌షాపు ఎదుట ఆందోళన

## -మద్యాన్ని బెల్టుషాపులకు విక్రయిస్తున్నారంటూ ఆరోపణ



**బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:**

బీర్లు ఉన్నా ప్రజలకు విక్రయించడం లేదంటూ మద్యం ప్రియులు ఆందోళన చేపట్టిన సంఘటన ఆదివారం మండలంలోని జగ్గుతండాలోని కనకదుర్గా వైన్స్ షాపు ఎదుట చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె.. మద్యం ప్రియులు ఆదివారం మద్యం కొనుగోలుకు రాగా లైట్ బీర్లు లేవంటూ సిబ్బంది చెప్పడంతో మద్యం ప్రియులకు, సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీంతో మద్యం ప్రియులు కనకదుర్గ వైన్‌షాపు షెట్టర్ కిందకి వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మద్యం ప్రియులు గోడౌన్‌కు వెళ్లి చూడగా అన్ని రకాల మద్యం బాటిళ్లు అందులో ఉండడంతో వారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైన్‌షాపుల్లో అన్ని రకాల మద్యం నిల్వ ఉంచకుండా వారి వారి గోడౌన్‌లో స్టాక్ ఉంచుకొని బెల్టుషాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మద్యం బాటిళ్లకు స్టిక్కర్‌లు వేసి వైన్‌షాపుల యాజమాన్యం సిండికెట్ అయి బెల్టుషాపులకు అధిక ధరలకు ఆటోలలో తరలిస్తున్నారని ఆరోపించారు. మద్యం ప్రియులు పరోక్షంగా బెల్టుషాపులకు వెళ్లి జెబులు ఖాళీ చేసుకునేలా వైన్‌షాపుల యజమాన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబ్కారిశాఖ వారు వైన్‌షాపులపై దృష్టి పెట్టి మద్యాన్ని బెల్టుషాపులకు తరలించకుండా షాపులో అందుబాటులో ఉండే విధంగా చొరవ తీసుకోవాలని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై అబ్కారి శాఖ సిఐ చిరంజీవిని వివరణ కోరగా వారు స్పందించలేదు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## జయశంకర్ గ్రౌండ్‌ను సందర్శించిన రజాక్

**రుద్రంపూర్, జనవరి 5 - ప్రభాతవార్త:**

రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌ను వర్కర్స్, స్పోర్ట్స్ మెన్ అభ్యర్థన మేరకు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆదివారం సందర్శించారు. జయశంకర్ గ్రౌండ్‌లో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. ఏదైతే గ్రాస్ ఏర్పాటు చేస్తున్నారో అది ఫుల్‌ఫీల్ కాకపోవడం వల్ల స్పోర్ట్స్ మెన్ లకు ఇబ్బంది అవుతుందని, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోష కరమైనదిగా భావిస్తున్నామన్నారు. 11 ఏరియాలలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా లో ఫ్లడ్ లైట్స్, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని భావిస్తూ, గ్రౌండ్ లో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల వాకర్స్‌కు ఇబ్బంది అవుతుందని, గతంలో రిప్రజెంటేషన్ చేసిన విధంగా ఏదైతే క్రికెట్, గ్రాస్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నారో అదేవిధంగా అథ్లెటిక్స్ కోసం రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న గ్రాస్ పనులతో పాటు వాకింగ్ రన్నింగ్ ట్రాక్లు కూడా ఏర్పాటు చేయాలని గ్రౌండ్లో స్టేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్ పి.సి, నుండి సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయాలని రజాక్ ను కోరడమైనది, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి పైన పేర్కొన్న సదుపాయాలను వారికి తెలియజేస్తామని పేర్కొన్నారు, వీరితో పాటు ఉద్యోగులు, వాకర్స్, అథ్లెటిక్స్, తదితరులు పాల్గొన్నారు

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన కోనేరు చిన్ని

కొత్తగూడెం/సుజాతనగర్, జనవరి 5 - ప్రభాతవార్త:

గత ప్రభుత్వం పెట్టిన ధరణి పోర్టల్ లో పేరు తప్పు పడటం వలన ప్రభుత్వం ద్వారా రావాల్సిన రుణమాఫీ రాకపోవడం వల్ల అప్పుల బాధతో పురుగు మందు తాగి చనిపోయిన రైతు కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పరామర్శించారు. ప్రభుత్వం తరఫున మళ్లీ భూభారతిలో సరిచేసి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**కొత్తగూడెం క్రైం, జనవరి 5 - ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలోని రుద్రంపూర్ జాతీయ రహదారిపై ఆదివారం కారు బైక్ ఢీ కొనడంతో ముగ్గురు యువకులు గాయాలపాలైన సంఘటన రామవరం టూటౌన్ పరిధిలో జరిగింది. బంధువులు, స్థానికుల కథనం ప్రకారం... ప్రభుకుమార్, శివ, సాయి అనే ముగ్గురు యువకులు కొత్తగూడెంకు వెళ్తున్నారు., అదే సమయంలో విజయవాడ నుంచి వస్తున్న కారు బైక్ రెండూ రుద్రంపూర్ పార్కు సమీపంలో ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై వస్తున్న యువకులకు గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు, 108కు సమాచారం అందించి గాయపడ్డ యువకులను ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఒక యువకుడికి తీవ్ర గాయం కాగా ఖమ్మంకు తరలించినట్లు బంధువుల తెలిపారు. ఈ ప్రమాదంపై తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

## సిల్వర్ మెడల్ అందుకున్న యువనిత్ రెడ్డి

**మరిపెడ,జనవరి5,ప్రభాతవార్త:**

మరిపెడ మున్సిపాలిటి కేంద్రానికి చెందిన ఆర్.ఎస్ ప్లాజా బుక్స్ డిస్టిబ్యూటర్ రేసు సునిత-సత్తిరెడ్డిల దంపతుల పెద్ద కుమారుడు రేసు యువనిత్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుకుంటూ క్రీడల్లో రాణిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 4వ తేదిన హైద్రాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో గెలుపొంది సిల్వర్ మెడల్ సాదించాడు. దీంతో మున్సిపాలిటి ప్రజలతో పాటు, బంధుమిత్రులు, పాఠశాల బృందం అభినందనలు తెలిపారు.

## ఎస్టీ హాస్టల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:**



బయ్యారం ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహంలో 1999-2008మధ్య చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంలో మునిగితేలారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించుకొని ఈ రోజు సన్మానించడం చాలా సంతోషం కలిగించిందన్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్ సీతారాములు, వాచ్‌మెన్, వంట కుక్‌లు కోటయ్య, సురేష్, లింగన్న, లక్ష్మిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆంగోతు రాంబాబు, రమేష్, రవీందర్, రవిరాజ్, సీతారాం, రవి, హచ్చు, సుధాకర్, కోటేశ్వరరావు, మంగిలాల్, భాస్కర్, శ్రీను, వీరన్న, లాల్‌సింగ్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**మహబూబాబాద్ టౌన్,జనవరి5,ప్రభాతవార్త:**




తమ సమస్యలను పరిష్కరించాలని నిరవదిక సమ్మె చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డాక్టర్ రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వారి సమ్మెకు మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాట ఇచ్చి తప్పడం వలన విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వారిని వెంటనే రెగ్యులర్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న, కేజీబివి ప్రత్యేక అధికారులు సరస్వతి, నీలిమ, స్రవంతి, వివిధ విభాగాల ఉద్యోగులు భాస్కరరావు, గణేష్, నారాయణ, నవీన్, రాజశ్రీ, రమేష్, రవి, విజయలక్ష్మి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో ముసుగు దొంగ హల్‌చల్

**మరిపెడ,జనవరి5,ప్రభాతవార్త:**

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో 365జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న హరి సూపర్ మార్కెట్‌లో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని ముసుగు దొంగలు చోరికి పాల్పడ్డారు. షాపు యజమాని జంగాల నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు మాదిరిగానే షెట్టర్‌కు తాళం వేసి ఇంట్లో పడుకున్నామని ఉదయం చూడగా షెట్టర్ పైకి లేపి ఉందని దీంతో షాపును పరిశీలించగా రూ.30వేల నగదు అపహరించినట్లు వారు తెలిపారు. అతని పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లకావత్ లక్ష్మి దశదిన కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్



**జూలూరుపాడు ప్రభాతవార్త:**

మండలంలోని మాచినేనిపేట తండా గ్రామంలో ఆదివారం జరిగిన లకావత్ లక్ష్మీ దశదిన కార్యక్రమానికి ఇన్కమ్ టాక్స్ కమిషనర్ పలువురు ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు హాజరై లకావత్ లక్ష్మీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె కుమారుడైన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ను పరామర్శించారు పరామర్శించిన వారిలో ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రేగా కాంతారావు , సండ్ర వెంకటవీరయ్య , మాజీ శాసనసభ్యులు మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావుడ్యా రాములు , మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, సీనియర్ పార్టీ నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా భూక్య వీరభద్రం నాగ సీతారాములు గుండె పిన్ని వెంకటేశ్వర్లు చంద్ర నరేంద్ర కుమార్, బానోత్ బాలాజీ నాయక్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సూరంపల్లి రామారావు తాళ్లూరి జీవన్ కుమార్ యల్లంకి సత్యనారాయణ పోలుదాసు కృష్ణమూర్తి లేళ్ల వెంకటరెడ్డి రోకటి సురేష్ రాంశెట్టి రాంబాబు పొన్నెకంటి సతీష్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం లకావత్ హేమ్ల భూక్యా జవహర్ లాల్ జిల్లా ఓబిసి అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగిలాల్ దుద్దుకూరి మధుసూదన్ వివిధ శాఖల అధికారులు ప్రింట్ మరియు ఎలక్ట్రికల్ మీడియా మిత్రులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జగన్నాథపురంలో ఎఐటియుసి ప్రథమ మహాసభ



**ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మండల ప్రథమ మహాసభ ఆదివారం జరిగింది. గద్దల మహేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చాలీ చాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలకు గురై కార్మికులు చనిపోతున్నారని వాపోయారు. పంచాయతీ కార్మికులకు కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని, పింఛను సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ములకలపల్లి మండల గ్రామ పంచాయతీ యూనియన్ ఎఐటియుసి కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నరాటి రమేష్, బయటి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొక్కెరగడ్డ సతీష్, ప్రధాన కార్యదర్శిగా గద్దల మహేష్‌లు నియామకం కాబడ్డారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి యూసఫ్, ఎఐటియుసి మండల అధ్యక్షులు నారం సునీత, కార్యదర్శి ఎస్‌కె జబ్బార్, నాయకులు నరాటి రమేష్, బైటి అశోక్, కె సతీష్, సంజీవరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జరిమానా

## రెండు రోజులు జైలు శిక్ష

**కాటారం, జనవరి 5, ప్రభాతవార్త**

కాటారం పోలీస్ వారు వెహికల్ చెకింగ్ చేస్తుండగా మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి మహాదేవపూర్ మండలం బెగుళూర్ గ్రామానికి చెందిన కె.వెంకయ్య అనునతడు దొరకగా అతనిని శనివారం భుపాలపల్లి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా మేజిస్ట్రేట్ అతనికి రూ.1,000/ జరిమానా మరియు 2 రోజుల జైలు శిక్ష విధించిన్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. వెంకయ్యను పరకాల సబ్‌జైలు కు తరలించి నట్లు తెలిపారు. కాటారం ఎస్సై మ్యాక అభినవ్ మాట్లాడుతూ.. లైసెన్స్, హేల్మట్, నెంబర్ ప్లేట్, ఇతర పత్రాలు లేకుండా ట్రాఫిక్ నిబందనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపిన లేదా అధిక వేగంతో గాని, మద్యం సేవించి గాని వాహనాలు నడిపె వ్యక్తులపై చట్ట రీత్యా కటిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**మహాముత్తారం, జనవరి 5, ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ బుద్దార్థి సతీష్ కుమార్, రంజిత్ పటేల్ సహకారంతో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మహా ముత్తారం మండలోని స్తంభంపల్లి గ్రామాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కంటిలో శుక్లాలు, తెరిజియం, కంటిలో రెటీనాతో బాధపడుతున్న వారిని ఉచితంగా ఆపరేషన్ చేయబడునని తెలిపారు. వీరికి బిపి మరియు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించిన్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్స్ ఉన్న పేషెంట్స్ కి ఉచిత రవాణా మరియు భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ అనూష, రవళి యువత మరియు రాజేందర్, కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.

# పత్తి రైతులను నిండా ముంచుతున్న దళారులు



**కాటారం, జనవరి 5, ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టపడి పనిచేసి గిట్టు బాటు ధరలు లభించక పత్తి పండిస్తే కాటన్ కార్పొరేషన్ అప్ ఇండియా సీసీఐ కొనుగోలు కేంద్రాలు లేక గ్రామాలలోనే మద్య దళారులకు పత్తి పంటను రూ.5800 నుండి రూ.6500 క్వింటాల్ కు రైతులు అమ్ముకుంటున్నారని అక్కల బాపు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కేంద్రం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేస్తే రైతుకు కొంత మేలు జరిగేదని కానీ కేంద్ర ప్రభుత్వం రైతులకు 3 వ్యతిరేక చట్టాలు తెచ్చి స్వేచ్ఛా మార్కెట్ పేరిట పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేసి మద్య దళారులను పెట్టీ తమకు నచ్చినట్లుగా తక్కువ ధరలకు రైతుల పత్తి పంటలను కొనుగోలు చేస్తున్నాయని అన్నారు. జయశంకర్ జిల్లా కాటారం మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో అక్రమ పద్ధతుల లో పత్తినీ కొనుగోలు చేసే వారిని చూడటం వారి వాహనాలను అపడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా మార్కెట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందు వల్ల అక్రమ వ్యాపారులకు అడ్డులేకుండా పోయిందన్నారు. ఈ అక్రమ పత్తి వ్యాపారానికి అడ్డుకట్ట వేసి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరలు కల్పించాలని భారత ఐక్య యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో రైతులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు. తుడుందెబ్బ నాయకుడు దయ్యం పోచయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన చంద్రకళ

**ఎర్రుపాలెం, జనవరి 5, ప్రభాతవార్త:**



ఖమ్మంజిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా విభాగంలో ఎర్రుపాలెం గ్రామానికి చెందిన చిత్తులూరి చంద్రకళ రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడేందుకు ఎంపికైందని జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య తెలిపారు. శనివారం కల్లూరు మినీ స్టేడియంలో ఈ ఎంపికలు జరిగాయన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఈనెల ఏడోతేదీ నుంచి పదోతేదీ వరకు వరంగల్‌లో జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా ఖోఖో పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రకళను వ్యాయామ ఉపాధ్యాయుడు పి.వేణు అభినందించారు.

# కోడిపందాల స్థావరంపై దాడి

**ఎర్రుపాలెం, జనవరి 5, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామాపురం గ్రామశివారులో ఆదివారం కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొని ఏడు సెల్‌ఫోన్లు, ఆరు ద్విచక్రవాహనాలు, రెండు కోడిపుంజులు, రూ.8660నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రేపు మండలంలో భట్టి విక్రమార్క పర్యటన

**ఎర్రుపాలెం, జనవరి 5, ప్రభాతవార్త:**



ఎర్రుపాలెం మండలంలో మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. తొలుత మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో ఎఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.21లక్షలతో చేపట్టనున్న ఆరు సీసీ రోడ్లకు శంకుస్థాపన, ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో రూ.41.80లక్షలతో చేపట్టనున్న 11సీసీ రోడ్లకు శంకుస్థాపనలు, ఎర్రుపాలెం పట్టణ పరిధిలో రూ.18కోట్లతో నిర్మించనున్న ఆర్అండ్‌బీ డివైడర్ రోడ్డు నిర్మాణానికి, పెగళ్లపాడులో ఎన్ఆర్‌జీఎస్ కింద రూ.8.80లక్షలతో చేపట్టనున్న ఐదు సీసీ రోడ్లకు అలాగే తెల్లపాలెం గ్రామంలో రూ.9.80లక్షలు, కండ్రికలో రూ.ఏడులక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బయ్యారం వీరన్నకు అరుదైన గౌరవం

## -ఉత్తమ యూట్యూబ్ నటుడిగా పురస్కారం



**బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:**

నిత్యం సామాజిక స్పృహతో ఎంటర్‌టైన్ మెంట్ చేస్తూ పాటలు రాస్తూ పలు కళా వేదికల్లో ప్రదర్శించే వారు. వినూత్నంగా షాట్‌ఫిలిమ్స్ ద్వారా యూట్యూబ్‌లో ఉత్తమ నటుడిగా పరిచయం అయి లక్షలాది మంది వ్యూస్‌తో పెరు సంపాదించాడు. తాను స్థాపించిన బయ్యారం వీరన్న క్రియేషన్స్ ద్వారా చేస్తున్న నటకు ఉత్తమ నటుడిగా అవార్డు వరించింది. ఈ మేరకు ఆదివారం కరింనగర్‌లో హైద్రాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ ఈ అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# పేద, మధ్య తరగతి ప్రజలకు బత్తినేని ట్రస్ట్ వైద్య సేవలు ఓ వరం.



**బోనకల్: ప్రభాతవార్త,,**

పేద, మధ్య తరగతి ప్రజలకు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు ఓ వరమని ప్రముఖ షుగర్, జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం బీపీ, షుగర్, కంటి, ప్రత్యేక వైద్య శిబిరం ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ రక్తపోటు అధికంగా ఉన్నవారు బరువు పెరుగుదలను నియంత్రించుకుంటూ, క్రొవ్వు పదార్థాలు, వేపుళ్ళు, కేకులు, జంక్ ఫుడ్స్ కి చాలా వరకు దూరంగా ఉండాలన్నారు. మాంసాహారం నుండి లభించే క్రొవ్వులను, డాల్డా, వెన్న, హైడ్రోజినేటెడ్ నూనెలను చాలా వరకు తగ్గించుకోవాలని కోరారు. ఉప్పులో సోడియం అధికంగా ఉంటుందని, ఉప్పు అధికంగా తింటే శరీర ద్రవాల అసమతుల్యత పెరిగి రక్తపోటుని అధికం చేస్తాయని తెలిపారు. అందువల్ల ఉప్పు వాడకాన్ని తగ్గించాలని, బీ.పి. ఉన్నవారు రోజుకి 23 గ్రా. ఉప్పు కంటే ఎక్కువ తీసుకోకూడదని, బీ.పి. మరీ ఎక్కువగా ఉంటే రోజుకి 1 గ్రాము ఉప్పును మాత్రమే వాడుకోవాలని సూచించారు. మండల ప్రజలు ఈ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపులో వైద్యులు టీ పవన్ కుమార్,, డి సాయికుమార్ లు వైద్య సేవలు అందించగా బత్తినేని ట్రస్టు సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపి డబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు, క్యాంప్ సహాయకులు బొమ్మినేని కొండలరావు చేతుల మీదుగా పేషెంట్లకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బిల్లా విశ్వనాథం, దారగాని కృష్ణమూర్తి, సిపిఐ నాయకులు ఏలూరు పూర్ణ చందు, కొంగర కృష్ణయ్య, సహాయకులు ఆకెన పవన్, యంగల గిరి, విజయ పాల్గొన్నారు.

# టిపిసిసి చీఫ్‌ను కలసిన రావూరి రాంచంద్రయ్య



**బయ్యారం,జనవరి5,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇల్లందు ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండలపార్టీ నాయకులు ఉన్నారు.

# అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ

ఖమ్మం కల్చరల్ జనవరి 5 ప్రభాతవార్త:



ఖమ్మం పట్టణంలో ఆదివారం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి ముస్తాఫ్ నగర్ గోదాదేవి పిరమిడ్ వరకు అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ జరిగింది . తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసిన ఆనంద్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు రాష్ట్రాల నుండి మరి నేషనల్ అధ్యక్షులు కట్ట రెడ్డి పాల్గొన్నారు . తెలుగు రాష్ట్రాల నుంచి పిరమిడ్ పార్టీ మాస్టర్లు రావడం జరిగింది . ఈ కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగింది . ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ చింత అనిల్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ , ఉత్తర తెలంగాణ ఇన్చార్జ్ అంజయ్య , మహిళా విభాగం ఉత్తర తెలంగాణ రజిత వాణి , పి ఎస్ ఎస్ ఎం ఖమ్మం అధ్యక్షురాలు , కాటేపల్లి శైలజ , నల్గొండ జిల్లా నుండి కర్నాటి రాంబాబు , అరవింద్ రెడ్డి , శ్రీనివాస్ , విజయ్ , పలువురు సభ్యులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఆత్మజ్ఞానాన్ని అహింసా సిద్ధాంతాన్ని శాఖాహారాన్ని అవగాహన చేయడం . ఆత్మజ్ఞానం పరిపాలకులు అయిన నాడే ప్రజలకు సుపరిపాలన అందించడం జరుగుతుందని అనే ఉద్దేశంతో అవగాహన చేయడం కోసం ఈ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు .

# జానపద గాయకుడు పేరం నవీన్ కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందజేత

ఖమ్మం కల్చరల్ జనవరి 5 ప్రభాతవార్త:




జానపద గాయకుడు పేరం నవీన్ కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందజేశారు. ఆదివారం ఖమ్మం భక్త రామదాస్ క్షేత్రం లో జయహో జానపదం పల్లె పాటల జానపద హంగామా కార్యక్రమంలో ఆరు గంటలపాటు నిర్విరామం గా పాటలు పాడి రికార్డు సాధించారు. సభకు ముందుగానే జ్యోతి ప్రజ్వలన చేశాటి ఈ కార్యక్రమానికి హిందుస్థాన్ కళా కేంద్రం చైర్మన్ మాచర్ల నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ లావుడియా జీవన్ లాల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాంధ్ర వినోద రావు, సినీ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ పి ఎస్ వాసు, సినీ దర్శకులు బన్నీ యశ్వంత్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, శ్రీరామదాసు ఫే అండ్ సినీ నటి అక్షయ రూమీ, జి రవీందర్ నగేష్ మొగిలి గుణకర్, వనపర్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికారంగంలో వార్త పత్రిక ఒక బ్రాండ్

**-వార్త జాతీయ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో దుమ్ముగూడెం తహసిల్దార్, సీఐ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




పత్రిక రంగంలో వార్త జాతీయ దినపత్రిక ఒక బ్రాండ్‌గా నిలిచిందని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి వార్త దినపత్రిక ఎన్నో సంవత్సరాలుగా పత్రిక రంగంలో సేవలు అందిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిందని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సీఐ బొడ్డు అశోక్‌కుమార్‌లు అన్నారు. వార్త జాతీయ దినపత్రికకు సంబంధించి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక యాజమాన్యానికి స్థానిక రిపోర్టర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో పలు అంశాలను వెలికి తీసి ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం అనేక వార్తలు ప్రచురిస్తూ నిజాన్ని నిర్భయంగా ప్రచురించడంలో వార్త పత్రిక పేరుగాంచిందని, వార్త పత్రిక దినదినాభివృద్ధి చెందాలని సమాజంలో నాలుగవ స్థంభంగా నిలిచిన పత్రిక రంగంలో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. పలువురు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, దుమ్ముగూడెం ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి దేవాలయ చైర్మన్ డా.సుదర్శన్‌రావుకు ఘనసన్మానం

**-సన్మానించిన ఐఎంఏ, బీసీ ఐక్యవేదిక సభ్యులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలో గల అభయాంజనేయ స్వామి వారి దేవాలయ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు, డా.జయభారతి దంపతులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమక్షంలోఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, బీసీ ఐక్య వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. నిర్మలత్వం, ఆధ్యాత్మికత్వం, సమయస్ఫూర్తి, సేవాభావం కలిగిన డా.సుదర్శన్‌రావుకు ఈ పదవి



వరించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు, డా.ఏ.రమేష్ చంద్ర, డా.నీలిమ, డా.ఏ.మోహన్ రావు, డా.రామకృష్ణ,డా.సంతోష్, డా.భరణి, డా.రాజశేఖర్‌రెడ్డి, డా.రాజేందర్‌ప్రసాద్, డా.శ్రీక్రాంతి, డా.గీతాపావని, డా.ఏ.లోకేష్, డా.శ్రీకాంత్‌రెడ్డి, డా.నీరజరెడ్డి, డా.పవన్‌రెడ్డి, డా.పీ. విజయరావు, డా.ఎల్.సురేష్‌కుమార్, డా.కోటిరెడ్డి, డా.పుల్లయ్య, డా.నారాయణ, డా.అజిత్‌రెడ్డి, డా.కైలాస్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీసీ ఐక్య వేదిక నాయకులు కో. కన్వీనర్‌లు తాళ్ల రవికుమార్,కడియం రామాచారి, బండారు నాగేశ్వరరావు,అనుగోజు నరసింహాచారి, మేకల మల్లుబాబు యాదవ్,శాంతారావు, ఏకుల రామచంద్రయ్య, గండేపల్లి హనుమంతరావు, యర్రంశెట్టి నరసింహారావు, ఇజ్జడ రాంప్రసాద్, దనేకుల శ్రీనివాసరావు వెంకటరమణ, రమణయ్య, చల్లంగి దత్తాత్రేయ, సీతారాం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నెహ్రూకప్ విజేత కేఎన్‌ఆర్ లెవెన్ భద్రాచలం జట్టు

**-నెహ్రూ కప్ నిర్వాహకులు అభినందనీయులు**

**-తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో 29 సంవత్సరాల పాటు నెహ్రూ కప్ పోటీలు నిర్వహిం చటం అభినందనీయమని నెహ్రూ కప్ నిర్వాహకులను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య అభినందించారు. స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నెహ్రూ కప్ ముగింపు వేడుకలో నెహ్రు కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటువంటి క్రికెట్ పోటీల నిర్వహణ ద్వారా ఎందరో యువ క్రికెట్ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నెహ్రూ క్రికెట్ టోర్నమెంట్‌ను నిరాటంకంగా నిర్వహించాలని, ఇందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. నెహ్రూ కప్ లో విజేతగా నిలిచిన కేఎన్‌ఆర్ భద్రాచలం జట్టుకు విన్నర్స్ ట్రోఫీని, రన్నర్స్ గా నిలిచిన డార్క్ లేవన్ కొత్తగూడెం జట్టుకు రన్నర్స్ ట్రోఫీ ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సభ్యులు వల్లూరు పల్లి వంశీ, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల తరఫున హర్షిణి , లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల తరఫున మాగంటి సూర్య, టోర్నమెంట్ గౌరవ సలహాదారులు ఎస్ కే అజీమ్, కే ఎన్ ఆర్ మార్ట్ నాగరాజు, పట్టణ ప్రముఖులు గోళ్ల భూపతిరావు, తాళ్లపూడి రాము, రంగారెడ్డి, జియో రామకృష్ణ, తోటమల్ల సురేష్ బాబు, బాచినేని రామకృష్ణ, లెక్చరర్ కామేశ్వరరావు, తమ్మళ్ల వెంకటేశ్వర రావు, అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, సభ్యులు బాలమురళీ కృష్ణ, సుంకర శేషుబాబు, సీతారామరాజు,ఉదయ్, విద్యా సాగర్, బిక్షం రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్. జయ మాధురి, కూచిపూడి నాట్య బృందంతో కార్యక్రమం సందడిగా సాగింది.

# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం మీదగా అక్రమంగా పశువులను తరలిస్తుండగా బ్రిడ్జి పాయింట్‌లో ఉన్న చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... కూనవరం మండలం పరిధిలో గల వీఆర్‌పురం నుంచి సూజాతనగర్‌కు అక్రమంగా తరలిస్తున్న 2 గేదెలు, 6 దున్నపోతులు,1 పెయ్య దూడలు, 1 దున్నపోతు పిల్లలతో కలిపి ఇలా మొత్తం రెండు బోలెరో వాహనాలలో 10 పశువులను తరలిస్తుండగా భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పట్టణ పోలీసులు పట్టుకున్నారు. అనంతరం పశువులను తరలిస్తున్న 5 వ్యక్తుల పై కేసు నమోదు చేసి, పట్టుబడిన పశువులను పాల్వంచలో గల గోశాలకు తరలించినట్లు టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు.

# రామయ్య విహరించే హంస వాహనం ట్రయల్ రన్ విజయవంతం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 9వ తేదీన జరగబోయే ప్రధాన ఘట్టం తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవంలో శ్రీస్వామి వారి తెప్ప(హంసవాహనం)పై ఆశీనులు అయ్యి గోదావరి నదిలో విహరించనున్నారు. ఈ నేపథ్యంలో తెప్ప ఏర్పాటు పనులు పూర్తి అవ్వగా పలు శాఖల అధికారులు తెప్పోత్సవం కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా ఆదివారం ట్రయల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించి సమీక్షించారు. ట్రయల్ రన్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకపోవడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఎగ్జికూటివ్ ఇంజనీర్ రవీంద్రరాజు, సీఐలు సంజీవరావు, నాగరాజురెడ్డి, ఇరిగేషన్ డీఈ ప్రసాద్ పాల్గొన్నారు.

# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



సోమవారం భద్రాచలం ఐటిడీఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# గోటి తలంబ్రాలకై వడ్ల పూజ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

ఈ సంవత్సరం జరిగే భద్రాచలం శ్రీసీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలకు తయారు చేయటానికి శ్రీ లక్ష్మీ బాలాజీ సేవ సమితి ఖమ్మం సభ్యులు ఆదివారం వడ్ల పూజ దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి చైర్మన్ వడ్డే లక్ష్మీ మాట్లాడుతూ .. ఈ గోటి తలంబ్రాలు తయారు చేసి ఇవ్వటం చాలా ఆనందంగా వుందని, సేవ సమితి సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో వున్న భక్తులకు వడ్లు ఇచ్చి గోటి తలంబ్రాలు తయారు చేయటానికి ఇచ్చి మళ్ళీ వలిచి ఆలయ అధికారులు కు అందచేయటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమితి కమిటీ సభ్యులు వెంకటరమణ.జుపూర్ణ చంద్ర శేఖర్,వెంకటేశ్వర్లు, వి.తులసి, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ

## గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## మేయర్ పునకొల్లు నీరజ



ఖమ్మం కార్పొరేషన్ జనవరి 5 ప్రభాతవార్త

గంగపుత్రుల క్యాలెండర్ ను వైరా రోడ్ లోని కోణార్క్ హోటల్ నందు ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా గంగపుత్ర సంఘ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికోసం ప్రత్యేకంగా ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడమే కాక వారు వ్యాపారం లో అధిక లాభాలు పొందేలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. తుమ్మల యుగంధర్ గారు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరావు గారు అన్ని కులాలను సమాన దృష్టిలో చూస్తూ అందరూ ఎదగాలని ఎల్లప్పుడూ ఆశిస్తారని గంగపుత్రుల డిమాండ్ల సాధనకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు. మత్స్య శాఖ అధికారి శివప్రసాద్ గారు మాట్లాడుతూ గంగపుత్రులు ఐకమత్యంగా మెలుగుతూ వారి వృత్తిని కొనసాగించాలని వారికి ఎట్టి ఆపద వచ్చిన ప్రభుత్వ పక్షాన సహకారం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి గారు మాట్లాడుతూ గంగపుత్రులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని వారు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు చేపలు పట్టే హక్కు గంగపుత్రులకు జన్మ హక్కుగా ఉందని, వారికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ గారు మాట్లాడుతూ మత్స్యకారులకు ఆసరా పింఛను వర్తింపజేయాలని, జిల్లా కేంద్రంలో గంగపుత్రులకు స్థలం కేటాయించాలని వారు కోరారు. ఖమ్మం నగర గంగపుత్ర సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చేతి కృష్ణ గారికి, కార్యదర్శి డోలి శ్రీనివాస్ గారికి, కోశాధికారి కందరబోయిన మురళి గారికి నియామకపత్రాలు అందజేసి వారు సంఘ శ్రేయస్సు కోసం తోడ్పాటునందించాలని కోరారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన దేశ బోయిన సురేష్ ని సంఘీయులందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి , జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, యూత్ ప్రధాన కార్యదర్శి దేశబోయిన సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాక ఓం ప్రకాష్ రాష్ట్ర కార్యదర్శి పాకాల ఉపేందర్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబటి సుధాకర్ , నాయకులు దేశ బోయిన తిరుపతయ్య , వంగాల వెంకట్, చింతల మల్లేశం పిల్లి సుదర్శన్ కన్నం రమేష్ కీర్తి శ్రీనివాస్ సింగం అంజయ్య పూస కిరణ్ జీజుల రోహిత్, కుడుముల సత్యనారాయణ, సింగు శ్రీనివాస్ నరుగుల రవికుమార్ గోధుమల శ్రీనివాస్ కీర్తి నాగరాజు వడ్డే బోయిన రవి, గుండు ఉపేందర్, కందరబోయిన వెంకటేశ్వర్లు, మోసం యుగంధర్, పెద్దపల్లి సంజయ్, కన్నం నరేందర్ అంబటి రఘుబాబు నరుగుల బలరాం శంకర్, దామెర దయాకర్ నరుగుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు పది ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లు వితరణ

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 5 ప్రభాతవార్త



తలసేమియా చిన్నారులకు పది ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లను అందిస్తామని ఒలివ్ క్రిప్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గాదె బారవి తెలిపారు. నగరంలోని రితన్య ఆసుపత్రిలో గల సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా డేకేర్ సెంటర్‌ను ఆదివారం బారవి సందర్శించారు. చిన్నారులు రక్తం ఎక్కించుకున్న తర్వాత వారి శరీరంలో పెరిగే ఐరన్‌ను తొలగించేందుకు మాత్రల కన్నా ఇంజక్షన్‌లు వినియోగించడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు దాతలను సంప్రదిస్తున్నారు. పది మిషన్లు తన కంపెనీ ద్వారా అందిస్తామని బారవి ముందుకు వచ్చి సంస్థ బాధ్యులకు హామినిచ్చారు. తలసేమియా డేకేర్ సెంటర్‌లో చిన్నారులను కలిసి వారితో ముచ్చటించిన బారవి వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి చిన్నారులు రక్తం ఎక్కించుకోవడం ద్వారా రక్తంలో ఐరన్ శాతం పెరిగిపోతుందని అన్నారు. వైద్యులు సూచనలతో తమ సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఐరన్ చిలేషన్ ఇంజక్షన్‌లను ఇస్తున్నామని అన్నారు. ఇంజక్షన్ ద్వారా మందును చిన్నారని శరీరంలోకి సుమారు 8 గంటల పాటు ఎక్కించాల్సి ఉంటుందని, ఒక్కో చిన్నారికి ఒక్కో మిషన్ ఏర్పాటు చేసేందుకు సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో మిషన్ విలువ రూ.45 వేలకు పైగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.పావని, పి.అనిత, పి.ఉదయ్ భాస్కర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

## టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

క్రైమ్ ఖమ్మం జనవరి 5 ప్రభాతవార్త :

వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ప్రవీణ్ అనే రౌడీషీటర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణ తెలిపారు , ఆదివారం పత్రికలకు విడుదలచేసిన వివరాలు ఇలా ఉన్నాయి చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అతడిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు 20 24 డిసెంబర్ 14న నగరంలోని ఇందిరా నగర్ నగర ప్రాంతంలో రోడ్డును అక్రమంగా ఆక్రమించి వేసిన రేకుల షెడ్డు ను తొలగించారు ఈ క్రమంలో విధి నిర్వహణలో జెసిబితో మున్సిపల్ సిబ్బంది అక్కడ వెళ్లిన సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అడ్డుకొని దౌర్జన్యంగా దాడులు చేసి ఐరన్ రాడ్ తో జెసిపి అద్దాలను అతని సోదరుడు రవికుమార్ ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు అప్పట్నుండి నిందితులు భూకబ్జాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ వంటి వరుస నేరాలు చేస్తున్న నేపథ్యంలో బిఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు గతంలో కూడా దౌర్జన్యాలు అత్యాయత్నాల వంటి మూడు కేసుల్లో నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవించాడు సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని తెలిపారు గతంలో అతను ఖమ్మం నల్లగొండ జిల్లాల్లో సుమారు 30 కేసుల్లో 21 కేసుల్లో అరెస్టుఅయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగు తున్నాడు ఎక్కడైనా భూ వివాదం ఉంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా ఆక్రమించడం బాధితులపై దౌర్జన్యం చేయడం అడ్డుకున్న వారిని చంపుతున్న బెదిరించడం నైజంగా మారిందని వివరించారు ఎవరైనా సమాజంలో శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా వరుస నేరాలుగా పాల్పడిన యెడల వారి పైన ఆర్గనైజడ్ క్రైమ్ కింద కేసు నమోదు చేసి రిమాండుకు తరలింపు జరుగుతుందని సీఐ బాలకృష్ణ స్పష్టం చేశారు.






# కోయ చలకలో తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

రఘునాధపాలెం జనవరి 5 ప్రభాత వార్త



రఘునాధపాలెం మండలం కోయచలక గ్రామానికి చెందిన పెనుగొండ విజయ్ (43) అనారోగ్య కారణాలతో చనిపోయారు.. అతనికి ఇద్దరు కుమార్తె లు ఉన్నారు. మగ సంతానం లేకపోవడంతో పెద్ద కుమార్తె సిరిచందన తన తండ్రి పెనుగొండ విజయ్ కు ఆదివారం తలకొరివి పెట్టారు, పెనుగొండ విజయ్ దహన సంస్కారాలకు, చిమ్మపూడి గ్రామానికి చెందిన నిరంజన్ విజయ్ రూ 25 వేలు ఇచ్చారు. పెనుగొండ విజయకు భార్య కవిత, కుమార్తెలు సిరి చందన, శరణ్య ఉన్నారు.

# ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే అవసరం

## మేయర్ పునకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 5 ప్రభాత వార్త



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల షాది ఖానా నందు పల్లా జాన్ రాములు మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పళ్ళ జాన్ రాములు జ్ఞాపకార్థంగా వారి కుమారుడైన రాజశేఖర్ ప్రతి సంవత్సరం గఫూర్ ఆధ్వర్యంలో ఈ కరాటే పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలో మహిళలు ఆడపిల్లలు ముఖ్యంగా ఆత్మరక్షణ కోసం ఈ కరాటే విద్య అనేది తప్పకుండా నేర్చుకుని ఉండాలి అవసరం కూడా అని అన్నారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆశీసులు, మంచి ప్రతిభను చాటి ఛాంపియన్షిప్ ట్రోఫీని గెలుచుకోవాలని ఖమ్మం కి మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థులు చదువుతోపాటు ప్రతి క్రీడలు పట్ల ఆసక్తికరంగా మారాలని అన్నారు. అనంతరం ఫిబ్రవరి న జరిగే నేషనల్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, టోర్నమెంట్ ఆర్గనైజేషన్ టీం తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కు మన స్వాగతం పలికిన దానయ్య

రఘునాధపాలెం జనవరి 5ప్రభాత వార్త



ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో... జరిగిన తెలంగాణ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన శ్రీ నాయుడు సత్యనారాయణ గౌడ్ ని గౌడ సంఘం,మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తలుపునూరి దానయ్య జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వత్సవాయి రవి, పోలీసు వెంకన్న తదితర జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు..




## ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి పనిచేయాలి

**- మణుగూరు మండల బీఆర్ఎస్పార్టీ**

**కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05 :*



ప్రతిఒక్క కార్యకర్త పార్టీ బలోపేతమే ప్రధానలక్ష్యంగా పనిచేయాలని మణుగూరు మండల బీఆర్ఎస్పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలోని క్షత్రీయఫంక్షన్హాలులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అమలుకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ 13నెలలు కావస్తున్నా ఒక్కహామీ కూడా అమలుచేయలేదని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పాలని అన్నారు. పినపాక నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే రేగాకే దక్కుతుందన్నారు. ప్రతిఒక్కరు పార్టీ పిలుపులో భాగస్వాములై పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మణుగూరు మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, మండల, పట్టణ బీఆర్ఎస్పార్టీ నాయకులు వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, ఆవుల నర్సింహారావు, అక్కి నర్సింహారావు, ఏనిక ప్రసాద్, నాగెల్లి వెంకటేశ్వర్లు, వీరన్నబాబు, కాటబోయిన సుజాత, సకిని బాబూరావు, కలగుర శంకర్, ఉప్పుతల రామారావు, ముసా, బర్ల సురేష్, వెంకన్న, సరోజిని, లక్ష్మి, ఏసుమణి, ఇజ్రాయిల్, హాటియా తదితరులు పాల్గొన్నారు.

## పీకేఓసీ-4 ఆఫ్లోడింగ్ కంపెనీలో ప్రమాదంపై విచారణ జరపాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4 ఆఫ్లోడింగ్ కంపెనీలో జరిగిన ప్రమాదంపై వెంటనే సింగరేణి యాజమాన్యం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఓసీ-4లో ఆఫ్లోడింగ్ పనులు నిర్వహిస్తున్న దుర్గా కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదంలో గాయపడ్డాడని, సింగరేణి యాజమాన్యానికి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా ప్రమాదంలో గాయపడిన కార్మికున్ని భద్రాచలంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సింగరేణి అధికారులకు అక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్లకు ప్రమాదవివరాలు తెలియపరచాలని అయినప్పటికీ ఏఒక్కరికీ సమాచారం ఇవ్వకుండా గాయపడిన కార్మికున్ని దొంగచాటుగా ఆస్పత్రికి తరలించారని అన్నారు. ప్రమాదంలో గాయపడిన కార్మికునికి రెండు కాళ్లు విరిగాయని, అతనికి మెరుగైన వైద్యాన్ని కార్పోరేట్ హాస్పటల్లో అందించాలన్నారు. ఈ ప్రమాదంపై సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన బీటీపీఎస్ సీఈ బిచ్చన్న

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆదివారం భద్రాద్రి పవర్ప్లాంటు(బీటీపీఎస్) చీఫ్ఇంజనీర్ బి.బిచ్చన్న కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఈ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామకమిటీల ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05 :*

మణుగూరు మండల బీఆర్ఎస్పార్టీ పగిడేరు, కూనవరం గ్రామాల కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. పగిడేరు బీఆర్ఎస్పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులుగా దామల్ల దయాకర్, కార్యదర్శిగా పులి శ్రీను, ఉపాధ్యక్షులుగా సోంబోయిన సారయ్య, కుంజా వరదయ్య, సహాయకార్యదర్శులుగా వజ్జా ఆనంద్, పూనెం రాము, బండి సంతోష్, కోశాధికారిగా ఎస్కె ఖాదర్బాబుతో పాటు మరో 12మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అదేవిధంగా కూనవరం గ్రామకమిటీ అధ్యక్షులుగా ఎస్కె మూసా, కార్యదర్శిగా మడి వీరన్నబాబు, ఉపాధ్యక్షులుగా ఉప్పుతల రామారావు, బర్ల సురేష్, సహాయకార్యదర్శిగా పారుపల్లి రమేష్, కోశాధికారిగా జట్పట్ వెంకన్నలతో పాటు మరో 10మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*అశ్వాపురం టౌన్ ప్రభాతవార్త జనవరి 05:*



అశ్వాపురం మండల పరిషత్ మాజీ కోఅప్షన్ సభ్యులు ఎస్ కె ఖదీర్ కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలో మాజీ ఎంపీపీ

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 05:*



మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన గద్దల భరత్, సుమలత దంపతుల కుమార్తె శ్రీ ఆద్య అన్నప్రాసన వేడుకలకు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత. ఈ కార్యక్రమం లో గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు దేపంగి వెంకటరమణ,శివ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అబ్బయ్య వర్ధంతి

**నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త,జనవరి 05:*

అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంటలో మల్లెలమడుగు గ్రామపంచాయితీ మాజీ ఉపసర్పంచ్ దానూరి అబ్బయ్య వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపానికి మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒరుగంటి భిక్షమయ్య, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 05:*



అశ్వాపురం మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ వెనుక గల భూమి లో బంజారాల కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ కీ మరియు మేరమ్మ భవాని కి గద్దెల నిర్మాణము కార్యక్రమములో భాగంగా భూమి పూజాకార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఒరుగంటి రమేష్,మరియు సేవా లాల్ సేన ధర్మజాగరణ అధ్యక్షులు దారవాత్ సక్రు సాదు,అశ్వాపురం మండల సేన అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్ ,సేవా లాల్ సేన మండల అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు గుగులోత్ వీరాస్వామి,పాడ్య కేశవ, మణుగూరు మండల సేవా లాల్ సేన మహిళ అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, సేవా లాల్ సేన మణుగూరు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*పినపాక ప్రభాత వార్త, జనవరి 5.*



మండలంలోని ఇ బయ్యారం ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల విద్యా పూర్తయిన తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. నేను చాలా గొప్పదని ప్రతి మనిషికి ప్రతి సందర్భంలో వారి జీవితంలో ఒక మంచి స్నేహితుల అవసరం అని గుర్తు చేశారు.పదవ తరగతి పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా త్వరలో మరో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

## రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుని మర్యాద పూర్వకంగా కలిసిన విజయ్ గాంధీ

*బూర్గంపహాడ్ ,జనవరి 5, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ నియోజకవర్గం యువజన నాయకులు బట్ట విజయ గాంధీ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నల్గొండనాగార్జున సాగర్ వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు.



## బాధిత కుటుంబానికి సరుకుల అందజేత

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త



కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామపంచాయతీలో ఆదివాసి నాయకపోడు యువత ఆధ్వర్యంలో పిట్టల లస్మక్క కుటుంబానికి బండం రాకేశ్ రెడ్డి ప్రోత్సాహంతో ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గుంటి రాహుల్ మాట్లాడుతూ.. వారి ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రభుత్వం ఆదుకోవాలని, ఇల్లు శిధిలావస్థకు చేరడంతో ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సేవా సంఘం బాధ్యులు కోట అశోక్, గుంటి రాహుల్, చింతకుంట్ల శ్రీశైలం, కోట క్రిష్టాకర్, కోట దేవేందర్, భీముని రాకేష్, పిట్టల లక్ష్మీ, స్వామి, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## మంత్రిని విమర్శించే స్థాయి కేదారి గీతకు లేదు

మహాదేవపూర్ , జనవరి 5, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి,పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కేదారి గీతకు లేదని కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య అన్నారు.రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించే హక్కు గీతబాయికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోట సమ్మయ్య ఆదివారం ఆరోపించారు. ప్రస్తుతమున్న ఇసుక క్వారీలా కాంట్రాక్టర్లు అందరూ కూడా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లే అయినా కూడా మంత్రి ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఉంటున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ వాళ్ళను విమర్శించావు నేడు బిఆర్ఎస్ పార్టీ లో ఉండి కాంగ్రెస్ పార్టీ వాళ్ళను విమర్శిస్తున్నావని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళను విమర్శించిన అంత మాత్రాన సెలబ్రెటి కాలేవని, మిమ్మల్ని ఎవరైతే ప్రోత్సహిస్తున్నారో వాళ్ల ఎన్నటికీ సెలబ్రిటీ కాలేరని ఆరోపించారు. మాటలను నిన్ను చుస్తే మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ వాళ్ళను ఎట్లా పడితే అట్లా మాట్లాడితే చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య లు ఉన్నారు.

## మాంజా దారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

చిట్యాల, జనవరి 5 ప్రభాతవార్త:

ప్రాణాంతకమైన చైనా వస్తువులు మాంజ దారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ని షాపులను తమ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని షాపులలో లభించిన మంజ దారాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంతి పండగ నేపథ్యంలో పిల్లలు పతంగులు





ఎగురవేస్తారని గుర్తు చేశారు. పతంగులకు మంజా దారాలను వాడితే ప్రమాదంలో చిక్కుకుంటారని పేర్కొన్నారు. కొన్ని ప్రదేశాలలో ఇటీవల చైనా మాంజా దారాలను ఉపయోగించి గొంతులు తెగిపోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. వ్యాపారస్తులు ఇలాంటి ప్రమాదకర చైనా దారాలను విక్రయించరాదని హెచ్చరించారు. దొంగ చాటుగా విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ప్రజలు అధైర్య పడొద్దు... అండగా ఉంటా

### ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటా

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

భూపాలపల్లి, జనవరి 05, ప్రభాతవార్త



భూపాలపల్లి ప్రజలు అధైర్య పడొద్దు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు టీ 2 క్వార్టర్స్, 24 వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో సింగరేణి కార్మికులను, ప్రజలను, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, కలుస్తూ, పలకరిస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ టీ 2 క్వార్టర్స్ లోని సింగరేణి కార్మికులను కలుస్తూ, కార్మిక సోదరుల సమస్యలను తెలుసుకునేందుకు,బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు వార్డుల పర్యటన చేపట్టడం జరిగిందన్నారు. మహా నాయకుడు కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు సింగరేణి కార్మికులకు మొట్ట మొదటిసారిగా వారసత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రయత్నంలో కోర్టులు అడ్డం వచ్చిన మెడికల్ అన్ఫిట్ కింద దాదాపు 15 నుండి 20 వేల మంది సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చాడన్నారు. సింగరేణి యువ కార్మికులు కేసిఆర్ వల్లే తాము ఉద్యోగాలు చేస్తున్నామని తనతో చెప్తున్నారన్నారు. మొన్న జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీ చేయకూడదని అనుకున్నపుడు చాలా మంది అటు ఇటు పోయారు. దాంతో టీబీజీకేఎస్ ఓడిందని, మళ్ళీ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాన్ని బలోపేతం చేసే దిశగా అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు. ఈ రోజు ప్రజల్లో కేసిఆర్ లేని లోటు స్పష్టంగా కన్పిస్తుందన్నారు. కేసిఆర్ హయంలో జనరంజకమైన పాలన జరిగిందని, ఎన్నికల హామీలను అమలు చేయడంలో, ముఖ్యంగా ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడంతో పార్టీని బలహీనపరిచేందుకు చేసే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తాను శాసన సభ్యుడిగా ఒక్క విజన్ తో ఒక్క మార్క్ చూపిస్తూ అభివృద్ధి చేయడం జరిగిందని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను తీర్చానన్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడద్దని... అండగా ఎల్లప్పుడూ నేను ప్రజల పక్షాన పోరాడటానికి ప్రతి ఆదివారం పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యలను తీర్చే దిశగా ప్రభుత్వంపై పోరాడటానికి పనిచేస్తూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డుల్లో పర్యటిస్తారని హామీ ఇచ్చారు. ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరారు. భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, టిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కొత్త హరిబాబు మేకల రజిత ఎడ్ల మోనిక, టీబీజీకేస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, , బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి రవి, గడ్డం కుమార్ రెడ్డి, ఎండి కరీం, సింగనవేని చిరంజీవి, కరాటే శ్రీనివాస్, కృష్ణమూర్తి, అశోక్,, యూత్ నాయకులు శ్రీకాంత్ పటేల్,, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

చిట్యాల, జనవరి 5 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళ నాన్ని నిర్వహించారు. గత 15 ఏళ్లుగా వివిధ హోదాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని, తమ అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.201011 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఐటీ తరగతుల నిర్వహణ కోసం డిజి టీవీని ఈ సందర్భంగా పాఠశాలకు బహుకరించినట్లు కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ తెలిపారు. పూర్వ విద్యార్థులు ముప్పిడోజు కావ్య, మానస, దొడ్డి దేవేందర్, బుర్ర పవన్ కుమార్, ప్రశాంత్, తిరుపతి, ప్రవీణ్, సాయి తేజ్, మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి.




ఇల్లందు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె. యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సింగరేణి కన్వీనియన్స్ డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచుతారని ఎదురుచూస్తున్నారన్నారు. సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్డిఎఫ్సి బ్యాంకు ద్వారా 35 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తో పాటు లాభాలలో స్పెషల్ ఇన్సెంటివ్ గా 5000 రూపాయలు ఇవ్వడం హర్షనీయమన్నారు. దీంతోపాటు కార్మికుల రోజువారి వేతనంలో జీతం పెరిగితే ఆ కుటుంబాలు ఆర్థికంగా ముందుకు పోతాయి అన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి కార్మికుల వేతనాలు పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు 21 మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో టియుసిఐ ఏరియా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రఘు, భూక్య రాజేష్, ఊట్ల రాజేష్, రెడ్డబోయిన గోపి, తోకల ప్రేమ్, తేజావత్ వెంకన్న, రాము తదితరులు ఉన్నారు.

## బోగాసుగా మారిన సన్నారకం ధాన్యం బోనస్

టేకులపల్లి, ప్రభాతవార్త:



సన్న రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన బోనస్ బోగస్ గా మారిందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ ఆదివారం ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేపట్టలేదని మంత్రులు మాటలకే పరిమితమయ్యారని, మహిళలకు నెలకు 2500 రూపాయలు చెల్లిస్తామన్న విషయం మార్చారని, ఆసరా పింఛన్లు పెంపు జరగలేదని, ఇందిరమ్మ ఇళ్లకు సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారని, ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్‌పై కేసు, రిమాండ్‌కు తరలింపు

వేములవాడ, ప్రభాతవార్త.

వేధింపులకు గురి చేశాడని మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో మాజీ సర్పంచ్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ వివరించారు. వేములవాడ బాలానగర్‌కు చెందిన సయ్యద్ యాకూబ్ బి తన భర్త హైదర్‌పై పెట్టిన కేసులో ఆమెకు సహాయం చేస్తానని, వారి మధ్య ఉన్న సమస్యను పరిష్కరిస్తానని నమ్మబలికి కొనరావుపేట మండలం మంగళంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీనివాస్ ఆమె వద్ద ఉన్న ఎఫ్ఐఆర్ కాగితాలు తీసుకొని, తనతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నాడని తెలిపారు. పోలీసులకు, కోర్టుకు డబ్బులు ఇవ్వాలని ఆమెను బెదిరించి, ఆమె వద్ద నుంచి 30వేల రూపాయలు తీసుకున్నాడని తెలిపారు. యాకూబ్ బికి ఆమె భర్తతో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని తరుచూ లైంగికంగా వేధించడం, అంతేగాకుండా లైంగిక వాంఛ తీర్చాలని వేధింపులకు గురి చేస్తున్నాడని యాకుబ్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.

## పాత లింగాలలో రావూరి కాంతమ్మ మృతి నివాళులర్పించిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



**కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో రావూరి కాంతమ్మ ఆదివారం మృతి చెందారు.ఆమె పార్థివ దేహంపై తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషనర్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, లింగాల మాజీ ఎంపీటీసీ రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి కాంతమ్మ మృతి తీరనిలోటని పేర్కొన్నారు.

## తుమ్మల యుగంధర్‌ను కలిసిన నల్లమోతు లక్ష్మయ్య



**కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు ఆఫీస్‌లో వ్యవసాయ మంత్రి తుమ్మల తనయుడు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్‌ను కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూలబోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లమోతు లక్ష్మయ్యతో పాటు 20,21 డివిజన్ కాంగ్రెస్ నాయకులు యాలనాటి కోటేశ్వరరావు, కాటేపల్లి క్రాంతికుమార్, చంద్రశేఖర్ ముప్పా తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతున్న క్షతగాత్రుడిని పరామర్శించిన

**మర్రిగూడ,జనవరి5,ప్రభాతవార్త:**
మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు సంతోష్ యాదవ్ తండ్రి లక్ష్మయ్య గత రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సమాచారం తెలుసుకొని మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఉదయం ఎల్బీనగర్ యశోద ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అదేవిదంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,పి.నరసింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్,వనపర్తి వెంకటయ్య,మెరుగు మురళి,చామకూర వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసి అనంత రాజుగౌడ్

**మర్రిగూడ,జనవరి5,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మాజి మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి,తుంగతుర్తి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,పాల్వాయి స్రవంతిలతో మర్యాదపూర్వంగా కలిసి మర్రిగూడ మండలం ఎక్స్ ఎంపిపి అనంత రాజుగౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ రాజుగౌడ్‌ను శాలువాతో సన్మానించారు. వ రానున్న సంస్థాగత ఎన్నికల్లో మర్రిగూడ మండలంనుండి పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీనుండి తనకు అన్నివిధాల సహాయ సహకారాలు ఉంటాయని కేసిఆర్ హామీ ఇచ్చినట్లు మాజి ఎంపిపి అనంత రాజుగౌడ్ తెలిపారు.కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లు రాజుగౌడ్ తెలిపారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

**అశ్వారావుపేట రూరల్, జనవరి 5 ప్రభాతవార్త:**
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు(సోమవారం) మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మండలంలోని మద్దికొండలో పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, సిసి రోడ్ల శంకుస్థాపన, మొద్దులగూడెంలో పాఠశాల ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన, కొత్తనారంవారిగూడెంలో సిసి రోడ్లకు శంకుస్థాపన, నారంవారిగూడెం కాలనీలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, అల్లిగూడెంలో పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, అశా ్వరావుపేట పంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేయనున్నారని క్యాంప్ కార్యాలయం నుండి ఓ ప్రటటనలో తెలిపారు. అనంతరం దమ్మపేట మండలంలో పర్యటించనున్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 5 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎల్వీఆర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపును అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఉచిత మెడికల్ క్యాంపులో నిర్వహిస్తున్న పలు చికిత్సల గురించి ఆసుపత్రి యాజమాన్యాన్ని, అడిగి తెలుసుకున్నారు. ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన బిగ్ టీవీ వారిని ఎల్వీఆర్ ఆస్పత్రి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే జారి ఆదినారాయణ అభినందించారు.మండల ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.చెక్కులు పంపిణీ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకు వెళ్లి అందించారు. అనంతరం గిరిజన బాలుర హాస్టల్ సందర్శించి మధ్యాహ్న భోజనాల్ని పరిశీలించి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి. సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకటరామారావు, చిన్న శెట్టి చిట్టిబాబు,చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్, చామూర్తి గోపి శాస్త్రి, మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, తాళ్ల శంకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడిగా జీకే

**దబపేట, ఏజెన్సీ ,జనవరి 5 ప్రభాతవార్త :**



కారు డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడిగా దమ్మపేట కు చెందిన గట్ల. కుమార్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల పరిధిలోని నెమలిపేటలో నిర్వహించిన కారు డ్రైవర్ల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కుమార్ స్వామి ఎంపిక కగా ఉపాధ్యక్షుడిగా అభి, ప్రధాన కార్యదర్శి సమీర్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కుమారస్వామి కారు డ్రైవర్ల సమస్యలపై అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కార్ డ్రైవర్లు అందరూ పాల్గొన్నారు.

## ఎహెచ్‌ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన

**మునుగోడు,జనవరి5,ప్రభాతవార్త:**
మునుగోడు మండలంలోని రత్తిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాను ఆర్‌డబ్ల్యూఎస్ సిఈ వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు.స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలమేరకు మిషన్ భగీరథ రివ్యూలో భాగంగా ఆయన రత్తిపల్లి గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీరు చేరుతున్నాయా లేదా అని విచారణ జరిపారు.ఈ సందర్భంగా వాటర్ స్టోరేజి సమస్యను గుర్తించి కొత్త ఎహెచ్‌ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.గ్రామం ఎగువ ప్రాంతం కావడంవల్ల వాటర్ పూర్తిగా రావకపోవడంతో బ్రిడ్జివద్ద ఉన్న సంపును పరిశీలించి మరొక మోటార్ ద్వారా వాటర్ పంపింగ్ చేసేవిదంగా ప్రతిపాదనలు పంపించి సమస్య పరిష్కారం అయ్యేవిదంగా ప్రయత్నిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మిషన్ భగీరథ నీళ్ల పూర్తిగా అందుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.




## హమాలీ కార్మికుల విన్నూత్న నిరసన




**దమ్మపేట, జనవరి 5 ప్రభాతవార్త:**
పలు డిమాండ్‌ల సాధనకై తెలంగాణ సివిల సప్లై, జిసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం చెవిలో పువ్వులు పెట్టుకొని హామాలీలు తమ నిరసనను తెలిపారు. సమ్మె శిబరం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ జిసిసి హామాలీలు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని, హమాలీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా పరిష్కరించలేదని దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్ళడం జరిగిందన్నారు. గత అక్టోబర్‌లో ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి ఒక అంగీకారానికి వచ్చిందని, అంగీకరించిన ఎగుమతి, దిగుమతి రేట్‌లపై జీవో ఇవ్వకుండా వేతన బకాయిలు చెల్లించకుండా నాన్సివేత ధోరణి ప్రదర్శిస్తూ వస్తుందన్నారు. దీంతో హమాలీలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు భోగం సత్యం, ప్రసాద్, వెంకట్, నరసయ ్య, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బియాన్ డోనర్ సంస్థ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, జనవరి 5 ప్రభాతవార్త:**
బియాన్ డోనర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దబ్బతోగు గ్రామంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు శివ, మణి, వెంకట రమణ, మణికంఠ, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, చైతన్యలతో పాటు దబ్బతోగు కాలనీ పాస్టర్ బేతాళ ఆనంద్ ఆధ్వర్యంలో గ్రామంలోని దాదాపు 140 కుటుంబాలకు రగ్గులు, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ బియాన్ డోనర్ సంస్థ దేశంలో అనేక రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వెనుకబడిన పేద బలహీన వర్గాలు, గిరిజనులు, వలస గొత్తికోయలకు అనేకమందికి చేయూతనందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల రాంబాబు, గ్రామస్థులు, సంస్థ నిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**అశ్వారావుపేట రూరల్, జనవరి 5 ప్రభాతవార్త:**
మండలంలోని వినాయకపురం సబ్ స్టేషన్ నందు నేడు అనగా సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినాయకపురం సబ్ స్టేషన్ వద్ద ఉదయం 10.30 నుండి మద్యాహ్నాం 1గంట వరకూ సిజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్వి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున అశ్వారావుపేట మండలం, దమ్మపేట మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

*వైరా, జనవరి05,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధినగర్‌లో నివాసం ఉంటున్న పెరుమాళ్ళ నాగరత్నమ్మ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు. దీంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధి వారు నేత్రాలను సేకరించారు. నేత్రదానంకు అంగీకరించిన కుమారుడు పెరుమాళ్ళ సుబ్బారావును అభినందించారు. నేత్రనిధికి దానం చేసేందుకు ముందకు వచ్చిన కుటుంబ సభ్యులను లయన్స్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, రంగా సత్యనారాయణ, రంగా సింహాద్రి, ఆప్తాలమిక్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్యా కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ కోఆర్డినేటర్



*వైరా, జనవరి05,ప్రభాతవార్త:*

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాలలోని ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని స్టేట్ కోఆర్డినేటర్ ఆర్.జ్యోతి, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ పాపారావు సందర్శించి విద్యార్థులకు తగిన సూచనలను ఇవ్వడం జరిగింది. చదువు మానేసిన వారి కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది రెగ్యులర్ ఇంటర్‌తో సమానం అని, పై చదువులకు వెళ్లడానికి ఉద్యోగాల్లో ప్రమోషన్లకి ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, ప్రతి ఆదివారం నిర్వహించు తరగతులకు హాజరై తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ విద్యాసంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థులు గత సంవత్సరం 90% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందుబాటులో ఉన్న క్రాంతి జూనియర్ కళాశాల దూర విద్యా కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడినడ సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, లింగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంపి రఘురామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మచ్చా రామారావు

*వైరా, జనవరి05,ప్రభాతవార్త:*



వైరాకి చెందిన టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మచ్చా రామారావు ఆదివారం ఖమ్మంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురామిరెడ్డినని తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాశేఖర్‌తో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మచ్చా రామారావు మాట్లాడుతూ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ నియమించినందుకు ఎంపి రఘురామిరెడ్డిని కలిసి పుష్పగుచ్చాన్ని ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రేస్ నాయకులు ఫణితి సైదులు, పోలా శ్రీనివాసరావు, దార్న రాజశేఖర్, రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ,ంగా నరేష్, నాయుడు తదితరులు ఉన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక..



*.. కారేపల్లి.. జనవరి 5 ప్రభాత వార్త..*

ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన నూతన కమిటీ చైర్మన్గా ధారావత్ కళ్యాణ్ ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.8సింగరేణి మండల పరిధిలోగల సామ్య తండా గ్రామంలో స్వయంభుగా వెలిసిన ప్రసన్నాంజనేయ స్వామి 21 మెట్ల గుడి దేవస్థానం నకు ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామస్తులు 21 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆలయ చైర్మన్ గా దారావత్ కళ్యాణ్, గౌరవ అధ్యక్షులుగా భూక్య సక్రియ, ఉపాధ్యక్షులుగా లావుడియా నాగేష్, గుగులోత్ రాంబాబు (టీచర్)లను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా గుగులోతు రాజేష్,కిరణ్,మోతిలాల్ గాంధీ,సంతోష్, గాంధీ,రమేష్,వాంకుడోత్ బన్సీలాల్,రాంబాబు,మహేష్, సకృ, అశోక్,లకావత్ బన్సీలాల్,నునావత్ నాగేష్, అజ్మీర రవి,ఇస్లావత్ హీరలాల్,భూక్యా శ్రీను లను ఏనుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులు గుడి అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని, ఆలయ అభివృద్ధిని మరింత బలోపేతం చేసి ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎలాంటి అవకతవకలకు దోహదపడకుండా గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మీ వంతు కృషి అవసరమని తెలుపుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది

*వైరా, జనవరి05,ప్రభాతవార్త:*





వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణకు ఆత్మీయ అభినందన సభ సన్మాన కార్యక్రమాన్ని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మిత్రమండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికార రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ భట్టివిక్రమార్క సహకారంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా తనను సన్మానించడం గర్వంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. శాసనసభ్యులు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ సత్యానికి కార్పొరేషన్ పదవి రావడం సంతోషంగా ఉందని, కళల అభివృద్ధి సంస్థకు తగిన న్యాయం చేయగల సమర్థుడు నాయుడు అన్నారు. ఈ కార్యక్రంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మచ్చా రామారావు, దిశా కమిటీ మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, లయన్స్‌క్లబ్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, శీలం వెంకటనర్సిరెడ్డి, దూళిపాళ్ళ నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, సైదులు, కొప్పురావూరి శబరినాథ్, పొదిలి హరినాథ్, గంగారావు,నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, యండ్రపూడి శివశంకర్, నాయుడు వరుణ్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, నూతి సత్యనారాయణ, దొడ్డా పుల్లయ్య, మట్టూరు కృష్ణారావు, పమ్మి అశోక్, కొప్పురావూరి వెంకటకృష్ణ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్, కొప్పురావూరి వెంకటకృష్ణ, నాయుడు వరుణ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు దాసరి దానియేలు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొంతు రాంబాబు, కాంగ్రేస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు వనమా చిన్ని, వనమా వేణుగోపాలరావు, వజినేపల్లి చక్రవర్తి, రంగా జనార్ధన్‌రావు పాల్గొన్నారు. అనంతరం సన్మాన గ్రహీత నాయుడు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులను ఆర్యవైశ్య సంఘం మహిళలు




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## బాధిత రాములు కుటుంబానికి గ్రామ కమిటీ సహాయం



*కారేపల్లి; జనవరి 5 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెంది నసిఐటియు సీనియర్ నాయకులు కోయిల రాములు ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి సిపిఎం మాదారం శాఖ,మండల కమిటీ ఆధ్వర్యంలో బియ్యం ఆర్థిక సహాయాన్ని కుమారుడు కోయల మధుకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర సీనియర్ నాయకుల తుమ్మోజు రామ్మూర్తి, మండల కమిటీ సభ్యులు గుర్రం వెంకన్న, పొట్లకాయల రమేష్, బాగా వెంకట అప్పారావు, కావేటి రాములు,గుంపెనపల్లి నరసింహారావు,పాపినేని నాగేశ్వరరావు, కంచం కోటయ్య తదితరులు ఉన్నారు

## యువత భవితను అంధకారం చేస్తున్న బెట్టింగ్ యాప్స్ ను నిషేదించాలి

*కారేపల్లి జనవరి 5 ప్రభాతవార్త*

విద్యార్థి యువకుల జీవితాలను సర్వనాశనం చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేధించి, సోషల్ మీడియాలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వీ రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం స్థానిక విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి యువకులు ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ లలో పది రూపాయల నుండి ప్రారంభమై లక్షల రూపాయలు బెట్టింగులు పెట్టి పోగొట్టుకొని అప్పుల పాలై వందలాది మంది యువకులు జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని వారన్నారు. బెట్టింగ్స్ యాప్స్ వల్ల వేలాది మంది కుటుంబాలు అప్పుల పాలై నాశనమై రోడ్ల మీద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బెట్టింగ్ యాప్స్ వైపు యువకులను ఆకర్షించేందుకు కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఇంస్టాగ్రామ్ యూట్యూబ్లో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ యువకులను ఆకర్షిస్తున్నారు. ఆకర్షణకు గురైన యువకులు బెట్టింగ్ యాప్స్ లో ముందు తక్కువ అమోంట్ పెట్టి గెలుచుకొని తర్వాత పెద్ద మొత్తంలో అమోంట్ పెట్టడంతో అమోంట్ రాక యువకులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకొని యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ లలో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్స్ ను నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాము, ప్రశాంత్ ప్రవీణ్ భరత్ హరి దేవరాజు ఉదయ్ పాల్గొన్నారు.



నూకల అన్నపూర్ణ, కొదుమూరు భాగ్యలక్ష్మి, గజ్జల మణి, వజినేపల్లి సునీత, రాయల రోజా, స్నేహితులు, బంధువులు, బంధుమిత్రులు, అభిమానులు ఘనంగా సన్మానించారు.

# సత్తుపల్లి లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే

## ఇంటింటికి తిరిగి సీఎం ఆర్ చెక్కులు ఇచ్చిన ఎమ్మెల్యే





*సత్తుపల్లి జనవరి 5 ప్రభాతవా ర్త*

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని ఎనిమిది వార్డు లకు చెందిన 17 మంది కి వివిధ రకాల వ్యాధులు చోకి హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి స్వయంగా వారి ఇండ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి వారికి మంజూరైన చెక్కులను అందించారు. మున్సిపాలిటీ పరిధిలోని 3,4,6,10,13,15,20,17, వార్డులలో17 మంది వారు ప్రైవేటు హాస్పటల్లో చేరి వారివ్యాధులకు చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకోగా కేవలం అతి తక్కువ కాలంలోనే మంజూరైన ఐదు లక్షల పైన విలువైన సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వినూత్నంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులు చెక్కులు అందించడం జరిగింది. అతి తక్కువ కాలంలోనే ఈ పథకం కింద చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు తరఫున ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఇంటికి వెళ్లి చికిత్స చేయించుకున్న తర్వాతవారు ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది ఇంకా వైద్య సదుపాయం కావాలతదితర విషయాలు వారి కుటుంబీకులను అడిగి వారికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పటం జరిగింది. 8 9 10 వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ మురుగునీరు నిలిచిపోయి అస్తవ్యస్తంగా ఉందని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రవి బాబుకి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఫోన్ ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలా రాణి ఎస్సై టీ కవిత డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య పట్టణ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటిపద్మావతి జ్యోతి నాగుల్ మీరా కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు గోలి శ్రీనివాసరెడ్డి కమల్ పాషా మొరిశెట్టి సాంబశివరావు పింగళి శామ్యూల్ మానుకోట ప్రసాదు ఇరువాడ భూషణం సారధి రెడ్డి తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# ప్రభుత్వం స్పందించి గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి.

*వేంసూర్,జనవరి 5,ప్రభాతవార్త.*



వేంసూరు గ్రామం లో గత మూడు రోజులుగా జరుగుతున్న భూ పోరాటం ఉధృతం పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని గుడిసెలు వేసుకోవటం జరుగుతుంది. గుడిసెలను,గుడిసె వాసులను సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పడావ్ పడ్డ భూముల్లో ఇల్లు లేని పేదలు అట్టి భూములను శుభ్రం చేసి గుడిసెలు వేసుకుంటున్నారని పేదల బాధలను ప్రభుత్వం గమనించి వెంటనే వారికి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని,ఇల్లు ఇస్తామని చెప్పి పేదలకు ఇళ్ల వస్తాయని చెప్పి డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, సంక్రాంతి నుంచి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, వేంసూర్ లో కూడా గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్లు ఇవ్వాలని కోరారు. పేదల యొక్క సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్కె. రంజాన్ బి,సిపిఐ వేంసూర్ కార్యదర్శి లాల్ మహమ్మద్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాగసిరి వెంకటేశ్వరరావు, అంజమ్మ,హమీద్, బాలకృష్ణ, పుల్లమ్మ, సైదాబీ,సరోజిని వెంకటమ్మ,ఇజ్రాయిల్, రాంబాబు,దుర్గమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభిరాంరెడ్డి జన్మదిన వేడుకలు



*తల్లాడ, జనవరి 05, ప్రభాతవార్త*

స్థానిక లయన్స్ క్లబ్ బాధ్యుడు మద్యం వ్యాపారి అయిన శీలం శ్రీనివాసరెడ్డి మనుమడు అభిరాం రెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద వృద్దులకు శీలం శ్రీనివాసరెడ్డి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కటికి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, డిసిలు కర్నాటి లక్ష్మారెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, వేమిరెడ్డి నాగిరెడ్డి, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రెడ్డం రామకృష్ణారెడ్డి, రెడ్డెం నారాయణరెడ్డి, గుర్రాల బ్రహ్మారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువలో పడి యువకుడి గల్లంతు

*కల్లూరు, జనవరి 05, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని లోకవరం గ్రామం వద్ద ఆదివారం ఉదయం సమయంలో పరిమి శివ (19) తో పాటు అతని స్నేహితుడు ముగ్గురు కలిసి సాగర్ కాలువ వద్ద సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు ఇద్దరు కాలువలో పడ్డారు. ఒక యువకుడు ఒడ్డుకు చేరగా మరో యువకుడు గల్లంతయ్యాడు. సమీపంలో ఉన్న ప్రజలు ఎంత ప్రయత్నించినా మృతదేహం లభించలేదు. విషయం తెలుసుకున్న కల్లూరు పోలీస్, అగ్ని మాపక కేంద్రం సిబ్బంది, అంబులెన్స్ వారు ప్రమాద స్థలానికి చేరుకొని విషయాలను తెలుసుకొని గల్లంతైన యువకుని భౌతిక దేహం కోసం వెతుకులాట ప్రారంభించారు. అయినా సాయంత్రం వరకు దొరకలేదు. శివ తల్లి, కుటుంబీకులు లబోదిబోమంటూ ఏడుపులు అక్కడి వారిని కలిచివేశాయి. తూర్పు లోకారం, పడమర లోకారం, పుల్లయ్య బంజర తదితర గ్రామాల వారు కాలువ ఒడ్డుకు చేరుకుని మృతదేహం కోసం వెతుకులాట ప్రారంభించడంతో పాటు కాలువల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. యువకుడు కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం కావడంతో కాల్వ వద్దకు స్నేహితులతో వెళ్ళి సెల్ఫీ దిగుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మున్సిపాలిటీకి డోజర్ ట్రాక్టర్ ఏర్పాటు కార్మికులకు కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి జనవరి 5 ప్రభాత్ వా ర్త*


సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో అభివృద్ధి చేయటానికి గాను మున్సిపాలిటీ రూ15 లక్షలు నిధులతో కొత్తగాడోజర్ ట్రాక్టర్ను కొనుగోలు చేశారు. నూతనంగా కొనుగోలు చేసి ఈ డోజర్ ట్రాక్టర్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించే మున్సిపాలిటీకి అంకితం చేశారు. డోజర్ ట్రాక్టర్ ద్వారా మున్సిపాలిటీలో వీధులలో, పాఠశాలలో పేరుకుపోయిన దిబ్బలు, చెత్త



కుప్పలు, చెదరాలు, తదితర వాటిని దీని ద్వారా శుభ్రం చేయటానికి వీలుపడుతుంది. అనంతరం మున్సిపాలిటీలోని కార్మికులకు పి పి టి కిట్లు ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కుసం పూడి మహేష్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలా రాణి ఏఎంసీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు కమిషనర్ రవిబాబు కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి నాగుల్ మీరా కాంగ్రెస్ నాయకులు చల్లగొల్ల నరసింహారావు గోలి శ్రీనివాస్ రెడ్డి సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు పింగళి శామ్యూల్ మానుకోట ప్రసాదు వీరి వాడు నాగభూషణం సారధి రెడ్డి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## దేవాలయానికి రూ 70, వేలువిలువైన గ్రానైట్ వితరణ

*సత్తుపల్లి జనవరి 5 ప్రభాతవా ర్త*



సత్తుపల్లి మున్సిపాలిటీలోని ద్వారకాపురి 7వ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని ఏర్పాటు చేయటానికి రూ 70 వేల రూపాయలు విలువైన 500 అడుగులు గ్రానైట్ను ఖమ్మం కు చెందినశ్రీ సాయి బాలాజీ గ్రానైట్స్ యజమాని బండారు వెంకట్రామయ్య సతీమణి పద్మావతి కుమారుడుబాల ఉదయ్ కుమార్ సతీమణి సుప్రజ కుటుంబ సభ్యులు ఆదివారం ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం గర్భాలయ ముఖ మండపంలో నిర్మాణానికి ఇచ్చినపైన తెలిపిన గ్రానైట్ యజమాను లను వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని దేవాలయ నిర్మాణ ప్రతిష్ట మహోత్సవ కమిటీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ దేవాలయ నిర్మాణ పర్యవేక్షకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ఆలయ శాశ్వత ఛైర్మన్ చంద్రారెడ్డి ట్రస్ట్ ఛైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరరావు కోశాధికారి రాగల రమేష్ రెడ్డి లు గ్రానైట్ దాతలను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగాసత్కరించారు.

## దివ్యాంగుల ఆత్మగౌరవం భవనం నిర్మాణం కోసం కృషి చేస్తా



*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంలో దివ్యాంగుల భవనం నిర్మాణం కోసం కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. శనివారం కూసుమంచి క్యాంప్ కార్యాలయం నందు నేలకొండపల్లికి చెందిన భారత తెలంగాణ దివ్యాంగుల జేఏసి (బిటిడిజేఏసి) చైర్మన్ పివి చలమయ్య ఆధ్వర్యంలో దివ్యాంగుల బృందం వెళ్ళి కల్సి దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.20లక్షల వ్యయంతో కూడిన ఎస్టిమేట్ పత్రాలను అధికారులకు పంపినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం సహకరించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములుకు కూడా వారు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు గడిపూడి భాస్కరరావు, ఆకం లక్ష్మి, బాకీ రామకృష్ణ, పిల్లి నాగరాజు, స్వామి బాలయ్య, పుల్లయ్య, హుస్సేన్, నాగలక్ష్మి, ఎడవల్లి శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వంటమాస్టర్ ధనమూర్తి అనారోగ్యంతో మృతి

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*



రుచికరమైన వంటలు వండటమే కాదు, వండిన తర్వాత భోజనాలు చేసారా, వంటల రుచులు ఎలా ఉన్నాయంటూ పలువురిని ఆత్మీయంగా పలకరించే నేలకొండపల్లి గ్రామంకు చెందిన సీనియర్ వంట మాస్టర్ చట్టు ధనమూర్తి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సీనియర్ వంటమాస్టర్‌గా చట్టు ధనమూర్తికి నేలకొండపల్లిమండలంలో మంచి వంటమాస్టర్‌గా పేరొందారు.ఎంతో మందికి యువకుల కు చట్టు ధనమూర్తి వంటమాస్టర్‌లుగా శిక్షణ ఇచ్చారు. మృతుడు ధనమూర్తికి, భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వంటమాస్టర్ చట్టు ధనమూర్తి మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న వివిద రాజకీయ పార్టీల నాయకులు, ఆత్మీయులు వెళ్ళి ధనమూర్తి భౌతికాయం పైన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు ధనమూర్తి కుటుంబ సభ్యులకు వారు తమప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## 9న ఆల్ ఇండియా డిమాండ్స్ డే...

*కామేపల్లి,జనవరి 5 ప్రభాతవార్త:*

అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) ఆధ్వర్యంలో కామేపల్లి మండలం పండితాపురంలో ఆదివారం పోస్టర్‌లను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని,భారతదేశ మంతటా ఈ నెల 9న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఢిల్లీలో 13నెలల పాటు రైతు పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3నల్ల చట్టాలను రద్దు చేసే వరకు ఢిల్లీ సెంటర్‌లో పోరాటం చేశారు.ఆ పోరాటంలో అనేక రైతులు చనిపోయిన తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడ్డారు.అందుకే ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఎంఎస్పీ చట్టబద్ధం చేయాలని,అడవి హక్కుల చట్టం 2006ను సక్రమంగా అమలు చేయాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం అధికారులు వచ్చిన నాటి నుండి కార్పొరేట్ అనుకూల ధనిక అనుకూల నిర్ణయాలు తీసుకుంటుందని, వీటిని తిప్పికొట్టేందుకు ప్రజలు దేశవ్యాప్తంగా ఐక్యమిలిటెడన పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 9న ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా ఉంటుందని,ఈ ధర్నాలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ తేజనాయక్, ధరావత్తు లక్ష్మణ్, జిల్లా నాయకులు కేలోత్ లక్ష్మణ్, వడ్డే వెంకటేశ్వర్లు, బిక్కసాని భాస్కర్, లింగనబోయిన విశ్వనాథం, నాగం సూర్యనారాయణ, చల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉంది



*నేలకొండపల్లి, పభాతవార్త:*

మహిళలు ఆర్ధికంగా ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పేరుతో ప్రోత్సహిసో_ందని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి టీస్టాల్‌ను ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఆచార్లగూడెం గ్రామంకు చెందిన నందిని గ్రామ సమాఖ్య స్వర్ణలత స్వయం సహాయక గ్రూప్ లీడర్ జిల్లపల్లి సుభద్ర ఇందిర మహిళా శక్తి టీస్టాల్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రామయ్య, ఎంపివో సిహెచ్.శివ, ఎంఇవో బి.చలపతిరావు, మండల సెర్ప్ ఏపిఎం బి.అశోకరాణి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, ఎమ్మార్వై ఆలస్యం మధుసూదనరావు, సిసి పెద్దపాక వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*

విద్యార్థులు శారీరక ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. విద్యార్థులు అందరూ మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధి ంచగలరని ఆయన చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించాలని చెప్పారు. అనంతనగర్ గ్రామం వద్ద గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. విద్యార్థులకు చిన్న చిన్న రుగ్మతలు ఉంటే డాక్టర్ ఆర్,శ్రావణ్‌కుమార్, పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ మన్విత వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేసారు. యుక్త వయస్సు బాలికలలో వచ్చే మార్పుల గురించి వివరించి తీసుకోవలసిన జాగ్రత్తలను చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు, గురువుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని చెప్పారు. ఎల్లప్పుడు సమాజం పట్ల విద్యార్థులు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ చావా పద్మావతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ వెంకటేశ్వర్లు, పిహెచ్‌సి హెచ్‌ఇవో బి.వీరన్న, హెల్త్ అసిస్టెంట్ వై.రాణి, సూపర్‌వైజర్ దివ్య, కళావతి పాల్గొన్నారు.

## చిన్నారి హన్విత్‌రామ్‌ను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంకు చెందిన పేరాల గాంధీ (సత్యనారాయణ)



వ ం న ం వ ం డ ం హ న్విత్ రా మ్ ం అ న్న ప్రా స న మ హో త్స వం కు శ ని వా రం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు హాజరై చిన్నారి హని ్వత్‌రామ్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు గొలుసు రవి, ఎండి వాజిద్, భూక్య సుధాకర్, పయిడిమర్రి అజయ్, మారగాని పద్మారావు, మాదాసు ఆదామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## బాధితురాలుకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత



*నేలకొండపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామంకు చెందిన బాధితురాలు కాటం వెంకటలక్ష్మికి రూ.42వేలు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరైంది. ఈ చెక్కును బాధితురాలు కాటం వెంకటలక్ష్మికి ఆదివారం చెరువుమాధారం గ్రామం నందు నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి అందచేసారు. ఇటీవల చెరువుమాధారం గ్రామంకు చెందిన కాటం వెంకటలక్ష్మి అనారోగ్యం కారణం వలన ఆపరేషన్ చేయించుకున్నారు. ఇందుకు అయిన ఖర్చుల నిమిత్తం ఆర్ధిక సహాయం కోరుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కాటం వెంకటలక్ష్మికి సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరైంది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం నాయకులు షేక్.మైమద్, మహేశ్వర నాగేశ్వరరావు, ఎరదేశి నరసింహారావు, ఆకుల బ్రహ్మం, బీరెడ్డి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన కందాళ,మధు



*కూసుమంచి, జనవరి 5 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ ఖమ్మంజిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇటీవల చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలు వివరించినట్లు వారు తెలిపారు. అందుకు కేసీఆర్ సంయమనం పాటించాలని శ్రేణులకు, నాయకులకు సూచించినట్లు వారు తెలిపారు.

## రాములమ్మకు సీపీఎం నాయకుల నివాళి

*కూసుమంచి, జనవరి 5 (ప్రభాతవార్త) :*

తురకగూడెం సీపీఎం గ్రామశాఖ సభ్యుడు బుర్ర రామారావు తల్లి ఇటీవల మరణించగా ఆదివారం సీపీఎం నాయకులు పరామర్శించారు. తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ రాములమ్మ మరణం తీరని లోటని అన్నారు. రామారావు కుటుంబం పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉందని కొనియాడారు.ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ం శీలం గురుమూరి, మూడు గన్యానాయక్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కన్నెబోయిన వీరబాబు, పుసులూరి ఉపేందర్‌రావు, కూసుమంచి శాఖ రమేష్ తదితరులు నివాళులర్పించారు.

# పరుశురామవతారంలో పరవశింపజేసిన రామయ్య





-పులకరింపినజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

-నేడు నిజరూపాలంకారంలో స్వామి వారి దర్శనం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాల్లోని ఆరవ అవతారమైన పరుశురామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయలతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్నీ కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు పరుశురామావతారం విశిష్టతను వివరించారు. శ్రీమహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరుశురాముడు (భార్గవరాముడు) అని పిలువబడుతూ దుష్టుడైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవైఒక్కమారు దండెత్తి సంహరించాడు. ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభఫలితాలను పొందుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

-పులకరింపినజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను పులకరింపజేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు భద్రాచలంకు చెందిన కే.నరసింహారావుచే హనుమాన్ చాలీసా పారాయణం, 2 గంటల నుంచి 4 గంటల వరకు తాడేపల్లిగూడెంకు చెందిన బాలసుందరం చే శ్రీకృష్ణ లీలలు -హరికథ, సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు వేములవాడకు చెందిన పొలాస వినయకృష్ణచే వయొలిన్ కార్యక్రమం, 5.30 గంటల నుంచి 6 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన అనఘా చల్లా ఆధ్వర్యంలో కర్ణాటక సంగీతం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు కాప్రాకు చెందిన శాంకరి నాట్యస్థల్ ఆధ్వర్యంలో విజయపల్లిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, 6.30 నుంచి 7 గంటల వరకు సికింద్రాబాద్‌కు చెందిన మాతృశ్రీ కళానిలయం ఆధ్వర్యంలో ఎన్.వి.ఎస్.మాధవిచే కూచిపూడి నృత్యప్రదర్శన, 7 గంటల నుంచి 8 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎన్.పార్థసారధిచే భక్తి సంగీతం, 8 గంటల నుంచి 8.30 వరకు హైద్రాబాద్‌కు చెందిన నండూరి శారదచే కూచిపూడి నృత్యప్రదర్శన, 8.30 నుంచి 9 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన నాట్యమయూర నుంచి మద్దాలి సౌందర్యకౌశిక్‌చే కూచిపూడి నృత్యప్రదర్శన, 9 గంటల నుంచి 11 గంటల వరకు వినాయక నాట్య మండలి (సురభి) ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తులాభారం -నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్దులను చేశాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు కన్నులారా పరవశించారు.

-నేడు నిజరూపవతారంలో స్వామి వారి దర్శనం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు సోమవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో ఏడవ అవతారమైన నిజరూపవతారం (శ్రీరామవతారం)లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. లోకకంఠకులైన రావణ కుంభకర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామవతారం. వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదనిఅదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా వుండాలో ఆచరించి చూపించిన ఆదర్శపురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్యగ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుంచి విముక్తిని పొందుతారని వేదపండితుల ఉవాచ.

## ట్రైబల్ మ్యూజియం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

-ఐటిడిఏ పీవో బి.రాహుల్




భద్రాచలం, ప్రభాతవార్త :

ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి కొరకు జరుగుతున్న పనులు ముగింపు దశకు వస్తున్నందున పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా పనికిరాని వస్తువులేవి ఉంచకుండా మ్యూజియంను సర్వ సుందరంగా పర్యాటకులు ఆకట్టుకునేలా సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో జరుగుతున్న పనులు మరియు వివిధ కళాఖండాలు సక్రమంగా అమర్చినవి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం చుట్టూ ఉన్న వెదురుతో తయారుచేసిన దడిని మల్టీ కలర్ తో అందంగా తీర్చిదిద్దాలని, పర్యాటకులు గిరిజన మహిళలు మరియు పురుషులు సాంప్రదాయక దుస్తులు వేసుకొని ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా మనిషి రూపంలో ప్రతిమను మ్యూజియం లోపల అమర్చాలని, లోపల ఉన్న ఖాళీ ప్రదేశంలో పర్యాటకులు గిరిజన సంప్రదాయానికి సంబంధించిన వచ్చబొట్లు గోరింటాకులు మరియు సరదాగా ఫోటోలు దిగడానికి ఏర్పాట్లు చేయాలని, ఖాళీగా ఉన్న గోడల పైన పాతకాలపు గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ బొమ్మలు వేయించాలని అన్నారు. మ్యూజియంలో అమర్చిన గిరిజన కల్చర్ కు సంబంధించిన వస్తువుల ఆరలలో వాటికి సంబంధించిన పేర్లు మరియు చరిత్ర రాసి పర్యాటకులకు కనిపించే విధంగా డిజైన్ చేయాలని అన్నారు. మ్యూజియం ప్రారంభోత్సవ సమయం దగ్గరపడుతున్నందున మ్యూజియం పరిసరాలు మ్యూజియం లోపల పూర్తిగా శుభ్రం చేయించాలని అన్నారు. సెల్ఫీ పాయింట్లు పరిశీలించి పర్యాటకులు సెల్ఫీ తీసుకునేలా చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరించాలని, స్వాగత ద్వారం దగ్గర నుండి మ్యూజియం వరకు తాటి మట్టలు అందంగా తయారు చేసి విద్యుత్ దీపాలు అలంకరించాలని అన్నారు. పాతకాలపు నివాస గృహాలు పూర్తయినందున అందమైన గిరిజనులకు సంబంధించిన కళాఖండాలు చిత్రీకరించాలని అన్నారు. ఈనెల 7వ తేదీ నుండి సన్నాహక రివర్స్ ఉత్సవాలకు సంబంధించి కల్చరల్ ప్రోగ్రామ్స్ నడుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో ఉండే బాలబాలికలతో గిరిజనుల కల్చర్ కు సంబంధించిన ఆటపాటలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనుకున్న సమయం కంటే ముందుగానే మ్యూజియమును తయారు చేయడంలో శ్రద్ధ చూపినందుకు అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ రమణయ్య, డి ఈ హరీష్, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.



## ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 5 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ ఇంటిగ్రేటెడ్ మార్కెట్( వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్) నందు గ్రామ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నఆర్గానిక్ మేళా ను ఆదివారం ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖమ్మం లో ఈ మేళా ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉభయ రాష్ట్రాల రైతులు సేంద్రీయ పద్ధతిలో పండించినటు వంటి ఆర్గానిక్ పంటలను ఉత్పత్తును ఈస్టాల్స్లో పెట్టి అమ్ముకాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో పురుగుల మందులు వేసి పండించిన పంటలే ఎక్కువగా మార్కెట్లో అందుబాటులో ఉంటు న్నాయని వాటిని వినియోగించుకొని అనారోగ్యంనికి గురి అవుతు న్నామనిఅన్నారు. ఖమ్మం నగర ప్రజ లఆరోగ్యం దృష్ట్యా ఈ ఆర్గానిక్ పంటలను ప్రజలు ఆదరిస్తే నెలకు మూడుసార్లు స్టాళ్లను ఏర్పాటు చేయ టం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నల్లమల వెంకటేశ్వరరావు, కుతుంబాక మాధవి, నరేంద్ర స్వరూప్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నికులాలకు ప్రాధాన్యత

- మణుగూరు పెరిక పురగిరి క్షత్రియసంఘం ఆత్మీయసమ్మేళనంలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05




రాష్ట్రప్రభుత్వం అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు అర్బన్‌పార్కులో మండల పెరిక పురగిరి క్షత్రియసంఘం ఆత్మీయసమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మీఅందరి ఆశీస్సుల వలన భారీమెజార్టీతో పినపాక ఎమ్మెల్యేగా గెలుపొందానని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతిఒక్కటీ అమలుచేస్తామని అన్నారు. నిరుపేదలకు రాష్ట్రప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. ఇంత ఘనంగా ఆత్మీయసమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించుకున్న పెరిక సంఘం కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోపాలకృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ బుడగం రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసిన టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను స్థానిక జీఎం కార్యాలయంలో ఆది వారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కవి ఎటీ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్, బంగారి పవన్‌కుమార్, మస్తాన్, ముఖేష్, మురళీకృష్ణ, ఇమ్రాన్, నరేష్, వినయ్‌కుమార్, ఎల్.శంకరయ్య, రమేష్‌బాబు, బి.రమేష్, సుధాకర్ యాదవ్, వినోద్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, రేవన్ తదితరులు పాల్గొన్నారు.